



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 254, పేజీలు - 09

శుక్రవారం, డిసెంబర్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## కరెంట్ బిల్లుల ఎగవేతలో

# సిద్దిపేట ఫస్ట్

### - అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో విద్యుత్ రంగానికి సంబంధించి అసెంబ్లీలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో యాదాద్రి ప్రాజెక్టుతో పాటు ఛత్తీస్ గఢ్ తో విద్యుత్ ఒప్పందం, భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకంపైనా సీఎం రేవంత్ రెడ్డి న్యాయ విచారణకు ఆదేశించారు. విద్యుత్ రంగంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య శాసనసభలో వాడీ వేడీ చర్చ సందర్భంగా, తనపై వస్తోన్న ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సభాపతిని కోరారు. ఈ క్రమంలో సీఎం రేవంత్, జగదీష్ రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

**రూ.వేల కోట్ల అవినీతి**

భద్రాద్రి ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించి 8 ఏళ్లైనా పనులు పూర్తి కాలేదని మండిపడ్డారు. 'ఛత్తీస్ గఢ్ తో విద్యుత్ ఒప్పందం లోపభూయిష్టంగా ఉంది. టెండర్లు లేకుండానే ఒప్పందం జరిగింది. ఆనాడు మేము దీనిపై పోరాడితే మార్షల్స్ తో సభ నుంచి బయటకు పంపారు. 1000 మెగా వాట్ల ఒప్పందం వల్ల ప్రభుత్వంపై రూ.1,362 కోట్ల భారం పడింది. ఆ ఒప్పందాల వెనుక ఉద్దేశాలు బయటకు రావాలి. భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారు. ఒప్పందాల వల్ల ఇండియా బుల్స్ కంపెనీకి లాభం చేకూర్చారు. దీనిపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నాం.' అని రేవంత్ రెడ్డి గత ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

**24 గంటల విద్యుత్ పై కమిటీ**

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ విషయంలో సాధించింది గుండుసున్నా అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వ్యవసాయ విద్యుత్ అనే ప్రజల సెంటిమెంట్ ఆధారంగా ఒప్పందాలు చేసుకున్నారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్ పై అఖిలపక్షంతో నిజ నిర్ధారణ కమిటీ వేస్తున్నామని ప్రకటించారు. అప్పట్లో ఛత్తీస్ గఢ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెబితే సదరు ఉద్యోగి హోదా తగ్గించి మారుమూల ప్రాంతాలకు పంపారని అన్నారు. 'ఆనాటి ప్రభుత్వం ఏనాడూ సభ ముందు వాస్తవాలు బయటపెట్టలేదు. మేము విద్యుత్ శాఖను పూర్తి స్థాయిలో స్కానింగ్ చేసి వాస్తవాలను ప్రజలు ముందుంచాం. మొత్తం వాస్తవాలను బయటకు తీయాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ సవాల్ మేరకు జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాం. అప్పుడు మంత్రులుగా ఉన్న వారిని చేరుస్తాం. విచారణలో మీ ఉద్దేశాలేంటో తేలుతాయి. ఇప్పటివరకూ కొత్త ప్రాజెక్టు కట్టలేదు. 24 గంటల ఉచిత విద్యుత్ అంటూ అబద్ధాలు చెప్తున్నారు. సభలో దబాయిస్తూ ఇంకెంత కాలం గడుపుతారు.?' అంటూ సీఎం నిలదీశారు.

**సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు**

అటు, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దైంది. సీడబ్ల్యూసీ సమావేశం కోసం 6లో

## మరోసారి రెచ్చిపోయిన

# ఉగ్రవాదులు

### - ఆర్మీ వాహనాలపై దాడి, నలుగురు జవాన్ల వీరమరణం



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. పూంఛ్ జిల్లాలో గురువారం రెండు ఆర్మీ వాహనాలపై దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు జవాన్లు అమరులు కాగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. రాజౌరీ-థనామండీ-సురన్కోటె మార్గంలోని సావ్నీ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. బుఫ్లియాజ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా దళాలు బుధవారం రాత్రి కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో జవాన్లను తరలిస్తున్న ఓ ట్రక్కు, జిప్సీ వాహనాలపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉగ్రవాదులకు, ముష్కరులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని రక్షణ శాఖ పీఆర్ఓ కార్యాలయం తెలిపింది. ఘటనాస్థలికి అదనపు బలగాలను తరలిస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్రీయ రైఫిల్స్-48 పరిధిలో ఈ ఆపరేషన్ జరుగుతోందని ఆర్మీ అధికారులు తెలిపారు. నెల రోజుల వ్యవధిలో ఈ ప్రాంతంలో సైన్యంపై ఉగ్రదాడి జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. అప్పుడు ఇద్దరు కెప్టెన్లు, ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. కాగా, తాజాగా, 'ఉగ్రవాదులు ఉన్నారన్న నిఘా వర్గాల కచ్చితమైన సమాచారంతో బుధవారం రాత్రి జాయింట్ ఆపరేషన్ చేపట్టాం. ఆ ప్రాంతానికి అదనపు బలగాలను తరలిస్తున్నాం. ఆ సమయంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనాలపై కాల్పులు జరిపారు. బలగాలు దీటుగా స్పందించాయి' అని డిఫెన్స్ పీఆర్ఓ లెఫ్టినెంట్ కర్నల్ సునీల్ బర్త్వాల్ వెల్లడించారు. ఉగ్రవాదులతో సైనికులు ముష్టి యుద్ధం కూడా చేశారని అధికార వర్గాల సమాచారం. దాడి తర్వాత ఉగ్రవాదులు సైనికుల ఆయుధాలతో పారిపోయారని తెలుస్తోంది.

# విద్యుత్ శాఖ అప్పుల లెక్క ప్రమాదకరం

### - సభలో ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం వరుసగా శ్వేత పత్రాలు విడుదల చేస్తోంది. అర్థిక పరిస్థితిపైన శ్వేత పత్రం ప్రకటించిన ప్రభుత్వం..ఈ రోజు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. విద్యుత్ ఉత్పత్తి, ధీంట్లో ఇబ్బందులపై రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియాలనే ఆలోచనతో శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ శాఖ కు రూ 81,516 కోట్లు ప్రస్తుతం అప్పులు ఉన్నట్లు తేల్చారు.

**శ్వేతపత్రం విడుదల**

తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రంలో విద్యుత్ 6లో




# ఏపీ ఎన్నికలపై ఈసీ తొలి అడుగు

### - అధికారుల బదిలీలు, పోస్టింగ్స్ మార్గదర్శకాలు జారీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ ఆయా రాష్ట్రాల్లో అధికారుల బదిలీలు, నియామకాల కోసం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు ఎన్నికల అధికారులు, సీఎస్ లకు ఆదేశాలు పంపింది. ఎన్నికల సమయంలో జరగాల్సిన అధికారుల బదిలీలు, పోస్టింగ్స్ పై ఈ మార్గదర్శకాల్లో పలు సూచనలు చేసింది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారుల్ని బదిలీ చేయాలన్న నిబంధన ప్రకారం ఈసీ ఏపీ సహా నాలుగు రాష్ట్రాలకు మార్గదర్శకాలు పంపింది. ఇందులో నేరుగా ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ అధికారి కూడా తన సొంత జిల్లాలో ఉండకూడదని పేర్కొంది. అలాగే మూడేళ్లుగా ఒకే జిల్లాలో పనిచేస్తున్న లేదా 2024 జూన్ 30 నాటికి మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకుంటున్న వారిని ఆయా ప్రాంతాల్లో కొనసాగించరాదని తెలిపింది. అలాగే ప్రత్యామ్నాయాలు లేని చిన్న రాష్ట్రాల్లో ఈసీ సూచనల ఆధారంగా బదిలీలు, పోస్టింగ్స్ లు చేపట్టాలి. జిల్లాల ఎన్నికల అధికారులు, ఉప ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, 6లో



# విద్యుత్ రచ్చ

### - అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఆరో రోజైన గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం అన్నట్లు సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి.. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. సభలో అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము ఎవరికి భయపడేది లేదని.. కిరణ్ కుమార్ రెడ్డి జైల్లో పెట్టినా భయపడలేదన్నారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అక్బరుద్దీన్ ఎంత సేపు మాట్లాడినా అభ్యంతరం లేదన్నారు. చర్చ పక్కదోవ పట్టకుండా చూడాలన్నారు. అంతేగాక, విద్యుత్ బిల్లుల ఎగవేతలో సిద్దిపేట మొదటి స్థానంలో ఉండగా.. రెండు, మూడు స్థానాల్లో గజ్వేల్, హైదరాబాద్ సౌత్ పాతబస్తీ ఉన్నాయని రేవంత్ చెప్పారు. విద్యుత్ శాఖపై శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యానించారు.సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ 6లో

# బోయిన్ పల్లి మార్కెట్లో "సీ 2" లో సేట్ ఎవరు ?

- చెట్టి లక్ష్మణ్ యాదవ్ పై తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో రైతు ఫిర్యాదు
- గతంలో పలువురు రైతులను మోసం చేసిన ఘనుడు,సొంత షాపు లేని వ్యక్తులు అక్రమాలకుపాల్పడుతున్నారు
- బోయిన్ పల్లి మార్కెట్లో అన్ని తప్పుల తడకలు,పూర్తి నివేదిక ఇవ్వాలని కోరిన ప్రధాన కార్యాలయం.?
- ఆసియాలో అతిపెద్దది బోయిన్ పల్లి మార్కెట్,అందరి పరువూ తీస్తున్న కిరాయి దారులు
- రైతులను నిలువెల్లా ముంచుతున్న లైసెన్స్ లేని లైసెన్స్ దార్లు
- గతంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ఢిల్లీ రైతు ఫిర్యాదు.ఉత్తర భారతదేశంలో డమ్మీ లైసెన్స్ దారులు ఆగడాలు.?
- గత తప్పిదాలను తవ్వుతున్న ఉన్నత అధికారులు.? రుజువైతే లైసెన్స్ లు రద్దు.?
- బోయిన్ పల్లి మార్కెట్లో అవకతవకల పై విజిలెన్స్ అధికారులు సీరియస్ ?
- రికార్డ్ లో వర్జినల్ లైసెన్స్ పేరు, గోడలపై కొనుగోలు దారుని పేరు ? వాస్తవాల పై కసరత్తు









కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద యార్డుగా గుర్తింపు పొందింది. దేశంలో ఉన్న 17 రాష్ట్రాల నుంచి వివిధ రకాలైన కూరగాయలను దిగుమతి చేసుకునే బోయిన్ పల్లి మార్కెట్,సగటున ఒక రోజుకి 25 వేల క్వింటల కూరగాయలు తరలి రావడం ఇది మామూలు విషయం కాదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే వచ్చిన కూరగాయలు నిలువ ఉండకుండా,ఎప్పటికప్పుడు క్రయ,విక్రయాలు జరగడం గమనహర్హం.2001 డిసెంబర్ 20న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మోండా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్,గాంధీ హాస్పిటల్ పరిసర ప్రాంతాలు ట్రాఫిక్ అష్టదిగ్బంధానికి కారణమవుతున్న మోండా మార్కెట్ ని తరలించాలన్న ఆలోచనతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కమిషన్ ఏజెంట్లని తిరుమలగిరి మండలంలో ఉన్న సర్వేనెంబర్ 83పీ (పార్ట్) 23 ఎకరాల ప్రభుత్వ భూమిలో బోయిన్ పల్లి మార్కెట్ గా నామకరణం చేస్తూ 175 మంది కమీషన్ ఏజెంట్లకు లైసెన్సులు జారీ చేసిన విషయం విదితమే, వ్యవసాయ చట్ట ప్రకారం 1966 నియమ నిబంధనలకు లోబడి మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు వ్యాపార లావాదేవులు నిర్వహించాలని, అది కాకుండా కేటాయించిన షాపులని ఇతరులకు విక్రయించరాదని ప్రత్యేకంగా లైసెన్స్ పత్రంలోనే పొందుపరచడం గమనహర్హం. బోయిన్ పల్లిలో 20 ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ మార్కెట్, యార్డులో అధికారుల కళ్ళుగప్పి నూటికి 70 శాతం దుకాణాల లైసెన్స్ లు చేతులు మారడం, మార్కెట్ విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మిగిలిందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడ్డారు.అలాగే గతంలో మార్కెట్ యార్డ్ లో దుకాణం నెంబర్ బీ49 భరత్ వెజిటేబుల్స్ ప్రొపరేటర్ శ్రీశైలం ఓ అస్మద్దియునికి దుకాణం కిరాయికి ఇవ్వడం, దేశ రాజధాని హస్తినాకు చెందిన ఆలుగడ్డ రైతు జితేందర్ సింగ్ నుంచి లక్షల్లో ఆలుగడ్డ దిగుమతి చేసుకొని రైతుకు కుచ్చుటోపీ పెట్టి అడ్రస్( ఐపీ) లేకుండా మాయంకావడంతో లైసెన్స్ కలిగి ఉన్న శ్రీశైలంకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుంచి నోటీసులు మార్కెట్ సెక్రటరీకి జారీ చేశారు.అలాగే సంబంధిత తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు కావడంతో ఆగమేఘాల మీద ఉరుగుల పరుగులతో, మార్కెట్ యార్డ్ కి చేరుకొని నోటీసును అందుకున్న శ్రీశైలం షాక్ తో షేక్ అయి,ఎక్కడ తన లైసెన్స్ రద్దవుతుందన్న భయంతో, సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ప్రముఖులను ఆశ్రయించిన న్యాయం జరగలేదని, సంబంధీకుల వద్ద అప్పులు చేసి హస్తినాకు చెందిన రైతు జితేందర్ సింగ్ కు కిరాయి దారు ఎగ్గొట్టిన డబ్బు మొత్తం చెల్లించాడు.ఇదే తరహాలో మరో సంఘటన వెలుగులోకి వచ్చింది.బోయిన్ పల్లి మార్కెట్లో "సీ 2"షాప్ నాదే అంటూ చెట్టి లక్ష్మణ్ యాదవ్ ఢిల్లీలో నలుగురు రైతులను మోసం చేసిన వైనం,ఆయనపై ఆరోపణలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.అదేగాక గత నాలుగు రోజుల క్రితం తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో చెట్టి లక్ష్మణ్ యాదవ్ "సీ2 దుకాణం" నాదే అంటూ, అమన్ ఠాకూర్ తండ్రి దిలీప్ సింగ్ ఠాకూర్ వయస్సు 24 పిగడంబార్ గ్రామం ఇండోర్ మధ్యప్రదేశ్ పిన్ నెంబర్ 453331.ద్వారా 274 బస్తాల క్యారెట్ 2లక్ష 70వేల రూపాయల విలువగల క్యారెట్ దిగుమతి చేసుకొని అమన్ ఠాకూర్ రైతుకు ఎగనామం పెట్టినట్లు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.

### బోయిన్ పల్లి మార్కెట్లో "సీ2 సేట్ "ఎవరు ?

మార్కెట్ శాఖ జారీ చేసిన లైసెన్స్ ప్రకారం,లైసెన్స్ యజమాని పేరు ట్రేడర్ వివరాలు దుకాణం పై పొందుపరచాలి,కానీ 1966 వ్యవసాయ చట్టాన్ని తుంగలో తొక్కి క్రయవిక్రయాలు సాఫీగా నిర్వహిస్తూ.. షాప్ లైసెన్స్ నాదే అంటూ ఒకరు ఢిల్లీలో నాటకానికి తెరలేపితే,మరొకరు అసలైన లైసెన్స్ హోల్డర్ పేరు సమాధి చేసి వారి పేర్లు రాసుకోవడం,యాడ్ అధికారులు తమకేం పట్టనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం.

### అసలు ఈ "సీటు యాజమాని" ఎవరు ?

మార్కెట్ శాఖ జారీ చేసిన "సీ2"లైసెన్స్ సదరుయజమాని విక్రయించడంతో కొనుగోలు చేసిన "మల్లయ్య"తెరమీదకి రావడం,అలాగే తాను కొనుగోలు చేసిన షాపును కిరాయికి ఇచ్చి,మరో షాపు వద్ద ఆయన వ్యాపార లావాదేవీలు నిర్వహించడం, ఎల్ ఐ సి గోడను ఆనుకొని వ్యాపారం చేస్తుంది ఎవరు ?
వారికి నుంచి కిరాయి వాసులు చేస్తుంది ఎవరు ? ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటుంటే సూపర్వైజర్లు అధికారులకు కానరావట్లేదా ? "సీ2" పేరు మీద రైతులను మోసం చేసిన చెట్టి లక్ష్మణ్ యాదవ్, ప్రస్తుతం "సీ టు" కొనుగోలు చేసిన మల్లయ్య, వ్యవసాయ శాఖ జారీ చేసిన లైసెన్స్ షాపు యజమాని, ఈ ముగ్గురిలో ఎవరి పైన చర్యలు తీసుకుంటారు అధికారులు, త్వరలోనే తేలనుంది? అసలైన యజమాని ఎవరో అధికారులకు తెలుసు.
ఇప్పుడు అసలు,నకిలీ ఎవరో తెలుసు.అధికారులు చర్యలు తీసుకోవడానికి దొరికిన సదావకాశం.ఇదే మంచి సమయం ? అదేగాక లైసెన్స్ ద్వారా కేటాయించిన దుకాణాల్లో రైతు పంపిన సరుకు నిల్వ చేయాల్సిన చోట, కమీషన్ ఏజెంట్లు ఆడంబరాలకు పోతూ విశాలమైన గదులు నిర్మించుకుంటూ, లక్షలు వెచ్చించి భారీ లోహపు కడ్డీలతో నిర్మాణం చేపట్టారు. వచ్చిన సరుకు పెట్టుకోవడానికి చోటు లేకుండా మార్పులు చేర్పులుచేస్తున్నారు.సరుకును అంగట్లో(రోడ్డు) పెడుతూ గొడుగు నీడలో రోడ్డుపై సరుకులు పెట్టి విక్రయించడం పరోక్షంగా ట్రాఫిక్ అంతరాయానికి కారణమవుతున్నారు. మార్కెట్ అధికారులు పలుమార్లు హెచ్చరించిన పెడచెవిన పెడుతూ, ఖరీదుదారులకు కృత్రిమంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

### మార్కెట్ శాఖలో నిద్రలేస్తున్న విజిలెన్స్ అధికారులు ?

వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి గతంలో రాష్ట్రంలో ఉన్న 193 మార్కెట్ యార్డులల్లో ఎవరి పేరు పైన లైసెన్సులు జారీ చేశారు,వాటి వివరాలు వీలైనంత త్వరగా మార్కెట్ సెక్రటరీలు అందజేయాలని ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం.ఒకవేళ అదే నిజమవుతే 193 మార్కెట్ యాదర్డ్ లో ఒకటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నూటికి 70 శాతం లైసెన్సు కొనుగోలు చేసుకున్న వారే వ్యాపారం చేస్తున్నట్లు నిజ నిజాలు వెలుగులోకి వస్తే వారి లైసెన్సులు రద్దు అయ్యే అవకాశం లేకపోలేదు ? మార్కెట్లో లైసెన్సుల విక్రయాలే కాకుండా, లైసెన్స్ దారులమంటూ రైతులను నిలువెళ్ల ముంచుతున్న కేటుగాళ్లకు చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైందంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### వ్యవసాయ చట్టం పై అవగాహన లేని లైసెన్స్ దార్లు?

ఆసియాలో అతిపెద్దది అయిన డాక్టర్ బీ.ఆర్.అంబెద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో కమీషన్ ఏజెంట్లకు వ్యవసాయ చట్టం పై కనీస అవగాహన లేకపోవడం నిజంగా బాధాకరం.దేశంలో
ఎక్కడలేని విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేసిన లైసెన్స్ లో కేటాయించిన
షాపు కమీషన్ ఏజెంట్ దేనంటూ పత్రాలుఅందజేశారు.
కానీ చేపట్టిన దుకాణం నిర్మాణం పై ఎలాంటి అధికారాలు లేవని జారీ చేసిన లైసెన్స్ పత్రంలో పేర్కొన్నారు.
చిన్న పాటి ఇబ్బందులు తలెత్తుతే యాజమాని మరమత్తులు చేసుకునే వెసులుబాటు కల్పించింది
మార్కెట్ శాఖ.యార్డులో కొందరికి అవగాహన లేక ఏదో ఒక డొంక్కతో షాపుని నేలమట్టం చేసి ఆడంబరాల
కోసం నూతన రూపకల్పన చేస్తూ, అవసరమైతే అధికారులను మ్యానేజ్ చేస్తూ
నిర్మాణాలు కొనసాగుతున్నాయి.అసలు
చట్టంలో మార్పులు చేర్పులు చేసుకోవాలంటే మార్కెట్ కార్యదర్శికి లేఖ అందజేయాలి.
తద్వారా ఉన్నత శ్రేణి అధికారి
ఉన్నత అధికారులకు సదరు కమీషన్ ఏజెంట్ లేఖను జత చేస్తూ నివేదికను పంపుతారు.
అప్పుడు ఉన్నత అధికారులు యార్డులో ఉన్న దుకాణం పరిస్థితులు పరిశీలించి ఆపై
ఇవ్వాలా, వద్దా అని నిర్ణయం తీసుకుంటారు ఇది ప్రక్రియ.
ఇంత తతంగాన్ని వదిలి సొంత పెత్తనాలతో షాపులను నేలమట్టం చేస్తున్నారు.అలా
చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

### ఏఎంసీ మార్కెట్ ఛైర్ పర్సన్ వివరణ:

మార్కెట్లో జరుగుతున్న అవినీతి బాగోతాలు గతంలో చోటు చేసుకున్నాయి. బోయిన్
పల్లి మార్కెట్ చైర్ పర్సన్ గా రాగిరి హారిక బాధ్యతలు చేపట్టిన నుంచి ప్రక్షాళన చేస్తూ, సమస్యలకు పరిష్కారం చేస్తున్నారు. లైసెన్స్ అవకతవకలపై "ప్రశ్న న్యూస్" వివరణ కోరగా కమిటీ దృష్టికి ఏమీ రాలేదని, ఒకవేళ లైసెన్స్ లో అవకతవకలు చోటు చేసుకుంటే తక్షణమే సెక్రటరీ సహాయ సహకారంతో ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని చైర్ పర్సన్ రాగిరి హారిక తెలిపారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం సగృహంలో అయ్యప్ప స్వాముల రెండవ మహా పడిపూజ



నకిరేకల్ (ప్రశ్న న్యూస్) శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో అయ్యప్ప స్వాముల 2వ మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున అందరూ అయ్యప్ప మాలాధారణ స్వాములు, భక్తులు విచ్చేసి స్వామి వారి దీవెనలు, తీర్థప్రసాదాలు స్వీకరించగలరు అని వేముల వీరేశం కోరారు.

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజర్ ప్యానెల్ మెంబర్ గా కొక్కు గంగాధర్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు కొక్కు గంగాధర్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజర్ ప్యానెల్ మెంబర్గా నియామకమయ్యారు. హైదరాబాద్ రీజియన్ లోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఈ నియామక పత్రాన్ని కొక్కు గంగాధర్ గురువారం అందుకున్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఈ నియమాక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొక్కు గంగాధరను వర్మ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపినారు

## తాళాలు వేసిన ఇండ్లలో చోరీలు

### బ్రాహ్మణ వాడలో దొంగల హల్చల్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో దొంగలు పెట్రేగిపోతున్నారు. నిత్యం ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇండ్లలో దొంగతనాలు పాల్పడుతూ నగదు ఎత్తుకు వెళుతుండగా, పార్కింగ్ ల వద్ద నిలిపిన వాహనాలను, సైకిళ్లను ఎత్తుకు వెళ్తున్నారు. దీంతో పట్టణంలోని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.దొంగలను పట్టుకోవడమే కాకుండా నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన పోలీసులు ఏ మాత్రం స్పందించకపోవడంతో పోలీసుల తీరుపై జగిత్యాల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేరాల నియంత్రణకు చాలామంది తమ ఇండ్లకు సీసీ కెమెరాలను బిగించుకున్న దొంగలు చాకచకంగా వ్యవహరిస్తూ సీసీ కెమెరాలు, కంప్యూటర్ లోని హార్డ్ డిస్కులను కూడా ఎత్తుకు వెళ్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో అప్పుడప్పుడు తనిఖీలు ఉన్నప్పటికీ దొంగలు ఎలాంటి బెరుకు లేకుండా పోలీసుల కే సవాల్ విసురుతున్నారు. జగిత్యాల పట్టణంలోని పోలీసులు రాత్రిపూట గస్తీ చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడలో ఇంట్లో బీరువాలో ఉన్న 8 తులాల బంగారం,60 వేల నగదు, సీసీ కెమెరాల డివిఆర్ ను సైతం ఎత్తికెళ్ళినట్లు బాధితుడు పోలీసుల ఎదుట వాపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ సిఐ ఘటన స్థలాన్ని పరిశీలించి దొంగలను త్వరలోనే పట్టుకుంటామన్నారు. సమీపంలో ఉన్న సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు సిఐ నటేష్ పేర్కొన్నారు.

## అంకన్న గూడెం వీరభద్రవరం పేసా గ్రామసభలు వాయిదా

### సొసైటీ సభ్యులలో ఐక్యత లేకపోవడంతో అడ్డుకున్న గ్రామస్తులు

### ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఐటీడీఏ పీవో సిద్ధార్థ జైన్

### ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



ములుగు (ప్రశ్న న్యూస్ )వెంకటాపురం మండలం అంకన్న గూడెం వీరభద్రవరం ఇసుక సొసైటీ గ్రామసభలు నిర్వహించగా భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ సిద్ధార్థ జైన్ ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ముఖ్య అతిథులుగా హాజరైనారు పక్క గ్రామాల నుండి ఇసుక రీచ్ ల కోసం మా గ్రామాలకు వచ్చారు అని స్థానిక ప్రజలు ఆరోపించడంతో నిలిచిపోయిన గ్రామసభలు జాయింట్ కమిటీ వేద్దామని తద్వారా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుందామని ఈరోజు సభలు వాయిదా వేసిన పిఓ సిద్ధార్థ జైన్
మండలంలో నడుస్తున్న క్వారీల మీద నియంత్రణ లేదు కానీ కొత్త క్వారీలు ఎందుకు అంటున్న స్థానిక ప్రజలు ఒంటి చింతగూడెం మర్రివానిగూడెం క్వారీలలో భారీగా అక్రమాలు మీడియాను లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటున్న సొసైటీ సభ్యులు భారీ యంత్రాలతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు పట్టించుకోని అధికారులు గ్రామసభలలో మాత్రం నీతులు చెబుతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.

## బస్సు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్** ఘట్ కేసర్‌లో బస్ ప్రమాదంలో అనూప్ కుమార్(52) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ కేంద్రంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడిన అనూప్ కుమార్(52) అనేవ్యక్తిపై నుండి, వెనుక నుండి వస్తున్న ఆర్టీసి బస్సు ముందు టైర్ వెళ్లడంతో అనూప్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.
పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని మేడిపల్లికి చెందిన అనూప్ కుమార్, తనకూతురు స్వాతి(20)ని ఘట్ కేసర్ లోని సంస్కృతి కళాశాలకు బైక్ పై తీసుకెళ్తుండగా, ఘట్ కేసర్ బస్ స్టాండ్ వద్ద ప్రమాదవ శాత్తు బైక్ పై నుండి క్రింద పడ్డారు.బైక్ వెనకాలే వస్తున్న చెంగిచెర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, అనూప్ కుమార్ పై బస్ ముందు టైర్ వెక్కడంతో స్థానికులు అనూప్ కుమార్ ని స్థానిక హాస్పిటల్ కి తరలించారు. కూతురు స్వాతి స్వల్పగాయాలతో క్షేమంగా బయటపడింది.అనూప్ కుమార్ ని పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించారని తెలిపారు. మృతుడుకి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అనూప్ కుమార్ బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి,ఘట్ కేసర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ముగ్గురు బైకు దొంగలు అరెస్టు

**మేడ్చల్** జల్సాలకు అలవాటు పడి ఈజీమనీనే లక్ష్యంగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు కేటుగాళ్ళను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.మేడ్చల్ డిసిపి శభరీష్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరబాద్ కి చెందిన మహేష్(23), అమీర్(29), రాజు(27) బాల్య స్నేహితులు..ఈజీమనీకి అలవాటు పడి దొంగతనాలేప్రవృత్తిగా పేట్ బాషీరాబాద్, జీడిమెట్ల, అల్వాల్, మేడ్చల్, జిన్నారం, శంకరంపేట్ పోలీస్ స్టేషన్ లలో బైక్ దొంగతనాలకు పాల్పడుతూ గురువారం తెల్లవారుజామున పేట్ బాషీరాబాద్ పోలీసులకు చిక్కారు.వీరిపై ఇప్పటికే 16కేసులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితులనుంచి 17 బైక్ లను సీజ్ చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**కుత్బుల్లాపూర్** పార్లమెంట్ ఆవరణలో భారత ఉపరాష్ట్రపతి,రాజ్యసభ అధ్యక్షుడు జగదీప్ దన్కర్ ను కించ పరిచే విధంగా రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసన గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,షాపూర్ నగర్ చౌరస్తా లో బిజెపి రాష్ట్రమాజి ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి అధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు.

## శిశువు మృతదేహం లభ్యం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పారుతున్న మురుగునీటి కాలువలో గుర్తు తెలియని శిశువు మృతదేహం లభ్యమైంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

## చంద్రబాబు మాటలకు స్పందన కరవు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగాకేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకాణి విశాఖపట్నంలో జరిగిన యువగళం ముగింపు సభ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ యువగళంముగింపు సభలో ప్రసంగాలకు ప్రజల నుండి స్పందన లేదన్నారు. పవన్ కళ్యాణ్ ఎక్కడ ప్రసంగించిన కార్యకర్తలు సీఎం అంటున్నారని కానీ పవన్ సీఎం పదవిని చంద్రబాబుకు తాకట్టు పెట్టారన్నారు. టిడిపిజనసేన కలయిక నష్టం వాటిల్లడం కాదని లాభం చేకూరుతుందంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# ఇద్దరు డ్రైవర్లు మృతి

**బాపట్ల** బాపట్ల జిల్లా మార్టూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున రోడ్డు ప్రక్క ఆగి ఉన్న లారీని మరో లారీ వెనుక నుండి బలంగా ఢీకొంది. ఈఘనలో మధురైకి చెందిన రాజు టంగుటూరుకు చెందిన మేడవరపు సురేష్ అక్కడికక్కడే మృతి చెందారు. వీరిరువురూ డ్రైవర్లు గా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లారీ క్యాబిన్లో ఇరుక్కున్న సురేష్ ని అతికష్టం మీద బయటికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అక్కేశ్వరరావు తెలిపారు.

## విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బీజేపీ నిరసన దీక్ష

**శ్రీకాళహస్తి** విద్యుత్ ఛార్జీల పెంపు, లోడ్ షెడ్డింగ్ను నిరసిస్తూ బీజేపీ నాయకులు శ్రీకాళహస్తిలోని ఏడి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కరెంట్ బిల్లు బాధ్యతలతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేశారు, రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో, బిజెపి శ్రేణులను అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు, బిజెపి నేతలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి కావాల్సినంత విద్యుత్తు ఇస్తున్న , రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ని అమ్ముకుంటూ, ప్రజల నడ్డి విరుస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారంతో ఇప్పటికే తమ ఆర్థిక సంక్షోభంతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు పెద్ద దెబ్బ పడుతుందని , కరెంటు బిల్లును చూస్తేనే షాక్ కొట్టే విధంగా నేడు వేల రూపాయలు కరెంట్ బిల్లు వస్తుందని, సామాన్యుడు కరెంటు బిల్లును ఏవిధంగా కడతారంటు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు,వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామాన్యుడు విద్యుత్ బిల్లుల పెంపుతో నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రూపాయల నుంచి ఏడు రూపాయల వరకు విద్యుత్ యూనిట్ రేట్లను పెంచి ప్రజలపై భారం మోపారని అలాగే వ్యవసాయానికి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయడం రైతులపై భారం పెంచడమేనని అటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తక్షణమే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

# ఉపాధి పనులను కల్పించాలి

**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి గ్రామం నందు ఉపాధి పనులను వెంటనే కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు కల్పించకపోవడంతో ప్రజలు తమ కుటుంబాలతో కలసి వలసలకు వెళ్తున్నారని వారు తెలియజేశారు.

ఉపాధి పనులను కల్పించడం ద్వారా వలసలను అరికట్టవచ్చని వారు గురువారం రోజున ఎంపీడీవో కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం కు వినతి పత్రాన్ని అందజేశారు.ప్రజలకు వెంటనే 200 రోజుల పని దినాలను పెంచాలని, కేరళ రాష్ట్రం తరహాలో ఉపాధిలో రోజుకు వేతనం 600 ఇవ్వాలని, ప్రతి కూలీకి కరువు నిధి పదివేల రూపాయలు ఇవ్వాలని, చౌక దుకాణాల్లో నిత్యవసర సరుకులు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు,ప్రసాద్,రామంజి,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం పరిధిలో వైద్యులచే మాస్కులు పంపిణీ కార్యక్రమం

**శ్రీశైలం** కరోనా కేసులు మళ్లి పెరుగుతున్న నేపథ్యంలో మాస్కులు ధరించడం తప్పనిసరి అని శ్రీశైల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్ షహనాజ్ తెలిపారు...దేశ నలుమూలల నుండి నిత్యం వేల సంఖ్యలో భక్తులు శ్రీశైలం వస్తుంటారని కరోనా కేసులను పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు గా , మాస్కులు ధరించాలని చేతులను తరచూ శుభ్రపరచుకోవాలని సూచించారు ... దేవస్థానం పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి, భక్తులకు నిత్యం కరోనా నిబంధనలు పాటిస్తూ ఉండాలి అని వారికి సుశించి మాస్కను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్ఫూర్తి , శ్రీవాణి మరియు యజ్ఞ బ్రహ్మ ప్రసాద్,కిషోర్ బాబు, కరీం మరియు సిబ్బంది పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో

# ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

**ఆత్మకూరు.** నెల్లూరు జిల్లా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిగురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సీయం జన్మదినోత్సవం సందర్భంగా నోవా బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రక్తదానం చేశారు. ఆయనతో పాటు భారీగా నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రక్తదాన శిబిర నిర్వాహకులను, రక్తదాతలను అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రధాన దృష్టి సారించి అందులో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ఐదేళ్ల కాలంలో రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేశారని, స్కూల్ డ్రాప్ అవుట్స్ 34 శాతం ఉన్నది జగనన్న అభివృద్ధి పనులతో 9 శాతానికి పడిపోయిందని, జగనన్న విద్యా వ్యవస్థలో చేసిన సంస్కరణలు దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని వివరించారు.

విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకే ట్యాబ్ లు అందచేయడం జరుగుతుందని. వారి భవిష్యత్తుకు జగనన్న భరోసా ఇస్తున్నారని అన్నారు. వైద్య వ్యవస్థలో తెచ్చిన సంస్కరణలతో ప్రతి ఇంటికి వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, ఆరోగ్యశ్రీ పరిధిని మించి అందరికి వైద్యసేవలు అందించారని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వాటికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసహాయం అందచేశారన్నారు. నేడు ప్రభుత్వ వైద్యం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ప్రజలే చెబుతారన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోపారం వెంకటరమణమ్మ ,వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్, సర్దార్ ఆత్మకూరు ఎంపీపీ గీత వేణుగోపాల్ రెడ్డి ఆత్మకూరు సచివాలయ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్, వల్లభనేని రాజేంద్ర , ఏఎస్ పేట ఎంపీపీ పద్మజా రెడ్డి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## జగన్ పుట్టినరోజు సందర్భంగా తిరుచానూరులో రక్త దాన శిబిరం.

**తిరుపతి** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజునీ పురస్కరించుకొని తుడా చైర్మన్ ,చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచనల మేరకు తిరుచానూర్ సర్పంచ్ కె రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం తిరుచానూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముందుగా రక్త దాతలు పేర్లను నమోదు చేసుకున్న అనంతరం రుయా ఆసుపత్రి వారి మోడల్ బ్లడ్ బ్యాంక్ బస్సులో రక్తదానం చేశారు ఈ సందర్భంగా బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచనల మేరకు తిరుచానురు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కృపతో మరెన్నో చేసుకోవాలని కోరుకున్నారు.మా రక్తదాన శిబిరంలో తిరుచానూరు స్థానికులు రామచంద్రారెడ్డి యూత్ ఎంపీటీసీ నరేష్ రెడ్డి శేఖర్ రెడ్డి ముల్లపూడి సర్పంచ్ సూరి, వార్డ్ మెంబర్ మునీంద్ర రాయల్, హరి,చంద్ర(అబ్బోదు),వెంకటేష్,వాసు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డలో మరింత భద్రతా చర్యలు

**– కాపర్ డ్యాం నిర్మాణానికి ఏర్పాట్లు**

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీ ఏడవ బ్లాక్ లోని 19,20,21 పిల్లర్లు అక్టోబరు 21 సాయంత్రం 5:30 నిమిషాలకు కుంగిన విషయం తెలిసిందే.అయితే కుంగిన రెండు రోజులకే నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి ప్రెస్ మీట్ పెట్టి రిపేర్ బాధ్యత మాదే నని చెప్పుకొచ్చింది. మూడు రోజుల క్రితం మాకు సంబంధం లేదని ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని చెప్పింది. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు మేడిగడ్డ కుంగిన విషయంపై సీరియస్ అవ్వడంతో తాజాగా నిర్మాణం చేసేందుకు సిద్ధమైంది. మహారాష్ట్ర వైపు నుండి ఏడవ బ్లాకు లోని 19, 20, 21 పిల్లర్ ల వైపు కాపర్ డాం నిర్మించి 59 గేట్లు ఎత్తి నీటిని దిగువకు మళ్ళించే పనిలో నిమగ్నమైంది నిర్మాణ సంస్థ. తెలంగాణ వైపు నుండి ఎవరు కూడా బ్యారేజీ పైకి వెళ్లకుండా అధికారులు గేట్లను ఏర్పాటు చేస్తున్నారు.

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా కొక్కు గంగాధర్



**జగిత్యాల :** : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గాజగిత్యాల పట్టణానికి చెందిన కొక్కు గంగాధర్‌నియామకం అయ్యారు. హైదరాబాద్ రీజియన్‌లోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఈ నియామక పత్రాన్ని కొక్కు గంగాధర్ గురువారం అందుకున్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఆ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొక్కు గంగాధర్ ను పలువురు ప్రముఖులు, బంధు మిత్రులు అభినందించారు. తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి స్వయంగా కొక్కు గంగాధర్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## మహిళలకి ఉచిత బస్సులు పెట్టినంత మాత్రాన రాష్ట్రాలు మారిపోవు..

**– ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉద్యోగం ఇవ్వాలి**

**– బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకురాలు మట్ట జయంతి గౌడ్**

**హైదరాబాద్ :** మహిళలకి ఉచిత బస్సులు పెట్టినంత మాత్రాన రాష్ట్రాలు మారిపోవు.. ఉచిత విద్య ఉచిత వైద్యం ఉద్యోగం అవి చాలు వీటిని ఉచితంగా ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకురాలు మట్ట జయంతి గౌడ్ అన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా ఏ రాష్ట్రంలోనైనా కోరుకునేది ఒక్కటే ఉచితంగా ఇలాంటి పథకాలు చెందాల్సింది దివ్యాంగులకు వృద్ధులకు మాత్రమే... ఉచితంగా మహిళలకు బస్సు కేటాయిస్తే వాళ్ల సరదాలకు సంతోషాలకు వాళ్లు పాడుకుంటున్నారు దానివల్ల వచ్చే నష్టం ప్రతి ఒక్కరి మీద భారం పడుతుంది దాని విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ప్రభుత్వానికి ఉంది నోటిఫికేషన్లు వేసిన తర్వాత కూడా ఉద్యోగులు రాక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా మనం చూసే తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపడతామని రాహుల్ గాంధీ గారితో పాటు రేవంత్ రెడ్డి కూడా చెప్పారు.. ఎన్నో సంవత్సరాల బీసీల ఆకాంక్ష కులగనన చేపట్టాలని... తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంశం అవసరం లేదు.. మహిళలు ధైర్యంగా తిరగాలి అనుకుంటే ప్రతి ఒక్కరికి భద్రత కల్పించలేరు ఏ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే అంశాన్ని తీసేయాలని బీసి మహిళా సంఘం తరపున మేము కోరుకుంటున్నామన్నారు. ఎప్పుడైతే తప్పు చేసేవాడికి భయం అనేది కలుగుతుందో అప్పటివరకు ఇలాంటి అరాచకాలు జరుగుతూనే ఉంటాయి.... ఈ కొత్త ప్రభుత్వం వీటన్నిటి పైన ఆలోచించి అందరి ఆకాంక్షలు నెరవేర్చాలని మేము కోరుకుంటున్నాం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి మట్ట జయంతి గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## విఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలి



**బేతంచేర్ల** వీఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. నగేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని,ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులకు వీఆర్ఏల ద్వారా భర్తీ చేయాలని,నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.500 లును డిఏను 2018 జూన్ నుండి వేతనంతో కూడిన డిఏను తక్షణమే కొనసాగించాలని రికవరీ చేసిన అమౌంట్ ను వీఆర్ఏ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వీఆర్ఏలతో అక్రమ డ్యూటీలు చేయించరాదని, సర్వీస్ రూల్స్ వ్యతిరేకంగా డ్యూటీలు చేయించరాదని మొదలగు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ వై.నరేంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో తలారి చిన్నన్న,బి మద్దిలేటి,మహేష్, తలారి బాలయ్య ,టీ .బాల మద్దయ్య ,జీ మధు,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ నాదే...

**– పోచంరెడ్డి మురళి ధర్ రెడ్డి**

**– శ్వాసయినా ఉన్నంతవరకు.. నా రాజకీయం, జీవితం వైయస్సార్ కుటుంబం కు ,ప్రజలకు అంకితం.**

**పత్తికొండ** వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి గా పత్తికొండ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తా అంటూ బహిరంగ గా మాట్లాడిన పోచం రెడ్డి మురళి ధర్ రెడ్డి , పత్తికొండ పట్టణంలో చక్రాల రోడ్లో లో ఉన్న తన గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పత్తికొండలో తమకున్న అనుబంధాన్ని వివరించారు.వైయస్సార్ కుటుంబంలో నాకు ఎంత సాన్నిహిత్యం ఉన్న ఏ రోజు కూడా నోరు తెరిచి ఏమీ అడగలేదు,1989 సంవత్సరం నుంచి పత్తికొండ లోకల్ నాయకుడు ఎవరు కూడా ప్రాతినిధ్యం వహించలేదు, పత్తికొండలో పుట్టి పెరిగిన అప్పటినుండి 30 ఏళ్లుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా , ఎవరు ఎన్ని అనుకున్న 2024 లో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే టికెట్ నాదే,ఇంకా మెరుగైన అభివృద్ధి చేసి చూపిస్తా, ధీమా వ్యక్తం చేశారు, ఈ సందర్భంలో రెండు కొత్త పథకాలను త్వరలో ప్రారంభిస్తున్నాను ,పత్తికొండ టౌన్ సర్వీస్ నందు ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీసు, పోచిమిరెడ్డి సేవాదళ్ నందు సభ్యత్వం ఉన్న ప్రతి మహిళకు 200 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, పత్తికొండ పట్టణంలో ఎమ్మెల్యే పోటీగా ఇద్దరున్నారు, అందరికీ తెలిసిన విషయమే, వారి పరిస్థితి ఏంటని చర్చ కూడా మొదలైంది.మొత్తానికి పత్తికొండలో రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామాలు కనపడే ఛాన్స్ ఉంది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, సరోజ వార్డు మెంబర్ లైట్ నాగరాజు, బోడ సావిత్రి , బోడా శ్రీను, రామనాయుడు, లక్ష్మి కాంత్ రెడ్డి, పాల్గొన్నారు

# సీఐఎస్ ఎఫ్ భద్రత పరిధిలోకి పార్లమెంట్

న్యూఢిల్లీ : పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఘటనతో కేంద్రం అప్రమత్తమైంది. పార్లమెంట్ సెక్యూరిటీని పూర్తి స్థాయిలో సీఐఎస్ ఎఫ్ కి అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఢిల్లీలోని కేంద్ర మంత్రిత్వ శాఖల బిల్డింగ్‌లకు భద్రత కల్పిస్తున్న సీఐఎస్ ఎఫ్కే ఈ బాధ్యత అప్పగించనుంది. ఎయిర్‌పోర్ట్‌లు, ఢిల్లీ మెట్రోలోనూ ఈ సిబ్బందే భద్రతనిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..కేంద్ర హోం శాఖ ఈ ప్రతిపాదన తీసుకొచ్చింది. పార్లమెంట్ బిల్డింగ్ కాంప్లెక్స్ సెక్యూరిటీపై సర్వే నిర్వహించాలని ప్రతిపాదించింది. ఆ తరవాత అవసరాలకు అనుగుణంగా సీఐఎస్ ఎఫ్ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఇప్పటి వరకూ పార్లమెంట్ భద్రత బాధ్యత ఢిల్లీ పోలీసులకే ఉండేది. అయితే...ఇటీవల లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు దూసుకురావడం సంచలనం సృష్టించింది. పార్లమెంట్ సెక్యూరిటీని రివ్యూ చేసుకుని మరింత పటిష్ఠంగా మార్చుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. అందుకే...కేంద్ర హోంశాఖ పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించింది. చివరకు ఢిల్లీ పోలీసులకు బదులుగా సీఐఎస్ ఎఫ్ సిబ్బందికి పార్లమెంట్ భద్రతను అప్పగించాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. సభలోకి వచ్చే వాళ్లను చెకింగ్ చేసే బాధ్యతనూ సీఐఎస్ ఎఫ్కే అప్పగించనున్నారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో భద్రత బాధ్యతలు మాత్రం లోక్‌సభ సెక్రటేరియట్ పరిధిలోనే ఉంటాయి. ఢిల్లీ పోలీసులు వెలుపల భద్రత కల్పిస్తారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్‌ని పూర్తిగా మార్చేయడంతో పాటు రకరకాల సెక్యూరిటీ ఏజెన్సీలకు భద్రత బాధ్యతలు అప్పగించే బదులు పూర్తిగా ఒక ఏజెన్సీకి ఇవ్వడం మంచిదని హోంశాఖ భావించింది. పబ్లిక్ సెక్టార్‌కి సంబంధించిన పలు కార్యాలయలకు సీఐఎస్ ఎఫ్ భద్రత అందిస్తోంది. మొత్తంగా 350 సెన్సిటివ్ లొకేషన్స్‌లో సెక్యూరిటీ ఇస్తోంది. ఇప్పటి వరకూ ఉన్న పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్ (ఖూూ), ఢిల్లీ పోలీస్, పార్లమెంట్ డ్యూటీ గ్రూప్, అఖీఖఈ ఏజెన్సీలు సీఐఎస్ ఎఫ్ కిందే విధులు నిర్వర్తించనున్నాయి

## శాఖకు కార్యాలయాల తరలింపుపై స్టేటస్ కో

**– హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ముందుకు పిటిషన్లు !**

**విజయవాడ :** విశాఖకు కార్యాలయాలను తరలించాలనుకున్న ఏపీ ప్రభుత్వ ఆశలపై హైకోర్టు నీళ్లు చల్లింది.ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఏర్పాటు పేరుతో ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించే యత్నాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపాలని ట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు నిర్ణయించారు. త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయం వెల్లడించేవరకూ యథాతథ స్థితి పాటించేలా ప్రభుత్వాన్ని ఆదేశిశించారు. త్రిసభ్య ధర్మాసనం తీర్పు వచ్చేంత వరకు కార్యాలయాల తరలింపుపై స్టేటస్ కో విధించింది. సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు ముసుగులో విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుచేస్తున్నారని అమరావతి పరిరక్షణ సమితి మేనేజింగ్ ట్రస్టీ గద్దె తిరుపతిరావు, రాజధాని ప్రాంత రైతులు మాదాల శ్రీనివాసరావు, వలపర్ల మనోహరం హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. ఇదే వ్యవహారంపై రాజధాని రైతు పరిరక్షణ సమితి కార్యదర్శి ధనేకుల రామారావు, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు కల్లం రాజశేఖరరెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలు వేశారు. మంగళవారం జరిగిన విచారణలో ప్రభుత్వ న్యాయవాదులు సుమన్, మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిస్తూ.. ప్రస్తుత వ్యాజ్యాలను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపాలని కోరారు. ఈ అభ్యర్థనతోనే అనుబంధ పిటిషన్ వేశామన్నారు. సీఎం క్యాంపు కార్యాలయ వ్యవహారం త్రిసభ్య ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందన్నారు. అందువల్ల ప్రస్తుత వ్యాజ్యాలను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపాలని కోరుతున్నామన్నారు. విచారణ లోతుల్లోకి వెళ్లే ముందు తాము దాఖలుచేసిన అనుబంధ పిటిషన్‌ను తేల్చాలని కోరారు. బుధవారం జరిగిన విచారణలో హైకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలిస్తున్నారని పిటిషనర్ తరఫు లాయర్లు వాదించారు. ఫర్నిచర్ సైతం కొనుగోలు చేశారని చెప్పారు. న్యాయమూర్తి స్పందిస్తూ.. ఇరువైపుల న్యాయవాదుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని త్రిసభ్య ధర్మాసనంవద్దకు వ్యాజ్యాల్ని పంపాలని భావిస్తున్నట్లు.. త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెల్లడించేవరకూ కార్యాలయాల తరలింపుపై స్టేటస్ కో జారీ చేస్తానని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ రోజు విచారణలో ఆ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. విశాఖలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ ఏపీ సర్కారు గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. రిషికొండ మిలినియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంపు కార్యాలయాలను హై లెవెల్ కమిటీ గుర్తించింది. మిలీనియం టవర్స్‌లోని ఏ, బీ టవర్స్‌ను కేటాయించారు. ఈ మేరకు సీఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శాఖల సొంత భవనాలు, స్థలాలను తొలి ప్రాధాన్యంగా వినియోగించాలని ఆదేశాలు జారీ చేశారు. సొంత భవనాలు లేని శాఖలు, అధికారుల కార్యాలయాలకు మిలీనియం టవర్స్‌ను కేటాయించారు. రుషికొండపై నిర్మించిన భవనంలో సీఎం జగన్ ఉంటారు.

## మమ్మల్ని గెలికి ప్రభుత్వం తిట్టించుకుంటోంది

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తమను గెలికిందని బీఆర్ఎస్ నేత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఇలా తమను గెలికి తిట్టించుకోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆత్మరక్షణలో పడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇచ్చిన హామీలను, పథకాలను ఆలస్యంగా అమలు చేయడం కోసం లేదా ఎగ్గొట్టడం కోసం ఈ శ్వేతపత్రాలను తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వ అప్పులు బయటపడితే భవిష్యత్తు ఇబ్బంది అవుతుందని దానం నాగేందర్ వ్యాఖ్యానించారు. హరీశ్ రావు, కేటీఆర్‌ల మాటలకు మంత్రుల కౌంటర్లు సరిపోవడం లేదని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో మంత్రులు, కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలకు మాజీ మంత్రి హరీశ్ రావు ఉతికి ఆరేస్తున్నారని అన్నారు. మంత్రులు అసలు విషయాలు మాట్లాడకుండా.. పైపైన మాట్లాడి ఏదో చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి పదవి అనేది రేవంత్ రెడ్డి చిరకాల వాంఛ అని, ఆ పదవిని ఆయన అంత ఈజీగా వదులుకోబోరని వ్యాఖ్యానించారు. ఆయన టార్గెట్ పెట్టుకొని మరీ సీఎం అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్లు రిటైర్ అవుతారని తాను రెండేళ్ల క్రితమే చెప్పానని అన్నారు.కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తమకు చెప్పారని వివరించారు. తమ ఎమ్మెల్యేలు కొందరు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నారని.. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందనడం సరికాదని అన్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని చెప్పారు.

# దొంగ ఓట్లపై చర్యలు తీసుకోండి

**న్యూఢిల్లీ :** ఏపీలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై పార్లమెంటులో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ తన వాణి వినిపించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, విధి విధానాలపై బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలు ఏపీలో ఎక్కడా అమలు కావడం లేదని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించే పరిస్థితి లేదని పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. 'ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఈసీ ఆదేశాలను డీఆర్వోలు, స్థానిక సిబ్బంది ఏమాత్రం పాటించడం లేదు. ఓటర్ల జాబితాను ఒత్తిళ్లకు లొంగి మార్చేస్తున్నారు. ఈసీ ఆదేశాలు ఒకలా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది.' అని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నేతృత్వంలో నేతలు ఈసీని కలిసి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి టీడీపీ సానుభూతి పరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని ఆధారాలతో సహా వివరించినట్లు గుర్తు చేశారు. ఓటర్ల జాబితాలో లోపాలున్నాయంటే, కింది స్థాయి అధికారులపైకి ఉన్నతాధికారులు నెపం నెట్టేస్తున్నారని అన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదనే విషయాన్ని పార్లమెంటుకు వివరించారు.'కేంద్రం జోక్యం చేసుకోవాలి'తుది ముసాయిదా జాబితా విడుదల చేసిన సందర్భంలో 13 లక్షలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని గుర్తించినట్లు ఎన్నికల సంఘం అధికారులు చెప్పారని గల్లా జయదేవ్ పేర్కొన్నారు. ఆ అధికారిక ప్రకటన తర్వాత కూడా అందుకు పాల్పడిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.?. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని, పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించేలా చర్యలు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. 'ఏపీలో ఎన్నికల అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వెంటనే స్థానికులతో సంబంధం లేని అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించడంపై దృష్టి సారించాలి. ఓటర్ల జాబితాను సరిదిద్దాలి.' అని తెలిపారు.

పరస్పరం ఫిర్యాదులుఏపీలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని టీడీపీ, జనసేన నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చారు. స్వయంగా టీడీపీ అధినేత చంద్రబాబు సైతం సీఈసీకి ఈ అంశంపై దృష్టి తెచ్చారు. అధికార వైసీపీ నేతలే ఓటర్ల జాబితాలో టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ, జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. అటు, వైసీపీ నేతలు సైతం డబుల్ ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, ఓటర్ల జాబితాలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో సీఈవో కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్క్రూటినీ చేసి డబుల్ ఓట్లు ఉంటే తొలగించాలని ఆదేశించారు.రాష్ట్రానికి ఈసీ బృందంమరోవైపు, ఏపీలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. గురువారం సీఈసీ బృందం విజయవాడకు రానుంది. ఈ నెల 22, 23 తేదీల్లో కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల సన్నద్ధతపై భేటీ నిర్వహించనుంది. కాగా, ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావొచ్చనే చర్చ సాగుతోంది. అటు, రాజకీయ పార్టీలన్నీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి.

## అయోధ్య అక్షింతలకు జగిత్యాలలో అపూర్వ స్వాగతం





**జగిత్యాల** శ్రీరామ జన్మభూమి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు జగిత్యాలలో అపూర్వ స్వాగతం లభించింది. పట్టణంలోని గీత గ్రంధాలయం నుండి అక్షితలను విద్యానగర్ రామాలయానికి తరలించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అక్షితల కలశాలను తలపైన పెట్టుకుని శ్రీరామ నామ సంకీర్తనలతో పట్టణంలో ఊరేగించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు, భజనలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలలను సాకారం చేస్తూ శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన ఆలయ నిర్మాణం పూర్తయి జనవరి 22 న మందిరం ప్రారంభం అవుతున్న సందర్భంగా 22 వ తారీఖు నాడు ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతి ఇంటిలో అందరూ పూజ చేసుకోవాలని ప్రతి దేవాలయంలో ఘంటానాదం చేయాలని సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు అక్షింతలు జనవరి ఒకటవ తారీఖు నుండి 15 వ తారీకు వరకు ప్రతి ఒక్కరికి గడపగడపకు అందిస్తామని వాటిని ఎలా ఉపయోగించుకోవాలని ప్రతి ఇంటికి గడపగడపకు తిరిగి చెబుతామని తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో పాటు ఆహ్వాన పత్రాలు, శ్రీరాముల చిత్రపటాన్ని ప్రతి ఇంటింటికి అందించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ బుర్ర లోకేష్ జీ, భీమనాతి శంకర్,ఆకుతోట శ్రీనివాస్, ఎన్నమనేని అశోక్ రావు, మండలలోజు రాజేంద్రప్రసాద్, గుండేటి రాజు, ఇతర స్వయం సేవకులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మామిడాల రాములు, గాజోజు సంతోష్, జిట్టవేణి అరుణ్, ఇతర కార్యకర్తలు, వివిధ క్షేత్రాలు, బీరెల్లి స్వప్న వీరభత్తిని, కౌవోష్ణ, గాజోజు వర్షిని, ఇతర మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## 24న జరిగే "కురువ మహా సింహ గర్జన"ను విజయవంతం చేయండి



**కర్నూలు** 24న జరిగే "కురువ మహా సింహ గర్జన"ను విజయవంతం చేయాలని కర్నూలు కురవ సంక్షేమ సంఘం నాయకులు తెలియజేశారు. శుక్రవారం రోజున కర్నూలు జిల్లా కురువ సంక్షేమ సంఘం కార్యవర్గ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.మురళీ మనోహర్ అధ్యక్షత సమావేశమై ఈనెల 24వ తేదీన ఆలూరు నందు జరగబోయే "కురువ మహా సింహ గర్జన"కు జిల్లా నుండి నలుమూలలో ఉన్న కురువలు అందరూ మరియు గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు అందరూ హాజరై జయప్రదం చెయ్యాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగి ఉన్న కురువ కులం నుండి కర్నూల్ లోకసభ నియోజకవర్గ స్థానము మరియు జిల్లాలలోని కనీసం రెండు నియోజకవర్గాల నుండి శాసనసభకు ప్రాతినిధ్యం అవకాశం కురువలకు కల్పించాలని తెలుగుదేశం పార్టీ మరియు వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులకు కోరుతూ తీర్మానం చేయడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు కురువలను గౌరవించి సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. రక్షా హాస్పిటల్ నాగరాజు గారు మాట్లాడుతూ కురవలు అందరూ ఐక్యంగా ఉండి "కురువల మహా సింహ గర్జనను" విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు బత్తిన కిరణ్ కుమార్ గారు,బలరాం ప్రజా పరిరక్షణ అధ్యక్షులు,జిల్లా సంగోలి రాయన్న ప్రధాన కార్యదర్శి లక్ష్మీపురం మురళీమోహన్,రక్ష హాస్పిటల్ ఎండి నాగరాజు, సురేంద్ర బీసీ విద్యార్థి సంఘం,ఆర్పిపిఎస్ అధ్యక్షులు రవికుమార్,కనకదాస యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిక్కంటి పురుషోత్తం, యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పర్ల మహానంది,జిల్లా యువజన సంఘం కార్యదర్శి తడకనపల్లె కురువ లాలు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్‌ను వేధించిన ఆగంతకుడు

- దిశ యాప్‌కు కాల్ చేసి సహాయం కోరిన అగన్వాడీ టీచర్
- నిముషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకున్న దిశ పోలీసుల
- వేధింపులకు పాల్పడిన వ్యక్తిని వెంకటకృష్ణ గా గుర్తించిన పోలీసులు
- వెంకటకృష్ణ పై 354 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన రంగంపేట పోలీసులు



**కాకినాడ :** రంగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతమూరు గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ ను ఓ వ్యక్తి వేధింపులకు గురిచేశాడు. దీంతో బాధిత మహిళ దిశ యాప్ కు కాల్ చేసి సహాయం కోరింది. కేవలం ఎనిమిది నిమిషాల వ్యవధిలోనే దొంతమూరు గ్రామానికి దిశా పోలీసులు చేరుకున్నారు. బాధిత అంగన్వాడీ టీచర్ ఇచ్చిన వివరాలు పోలీసులు నమోదు చేశారు. అనంతరం దిశా పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. స్థానికంగా నివాసముండే వెంకటకృష్ణ అనే వ్యక్తి వేధింపులకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో తెలిసింది. అంగన్వాడి టీచర్, ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంపేట పోలీసులు వెంకటకృష్ణ పై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 354 ం కింద వెంకటకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపదలో ఉన్న తనకు దిశా పోలీసులు ధైర్యం చెప్పి భరోసా కల్పించారని బాధిత మహిళ సంతోషం వ్యక్తం చేసింది. అంతేకాకుండా నిందితునిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేశారని పేర్కొంది. అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న సమయంలో దిశా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని అనేకమందికి సూచించిన విషయాన్ని బాధిత మహిళ గుర్తు చేసింది. ఆపదలో ఉన్న తనకు అదే దిశ యాప్ రక్షణ కవచంలా ఉపయోగపడిందని సంతోషం వ్యక్తం చేసింది. దిశ యాప్ సర్వీస్, పోలీసుల వేగవంతమైన పనితీరు స్వయంగా చూశానని అంగన్వాడీ టీచర్ స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని బాధిత మహిళ సూచించింది. అదేవిధంగా అమ్మాయిలు, మహిళలను వేధించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దిశా పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ద్విచక్ర వాహనాలను కలెక్టరేట్‌కు అందచేసిన హీరో మోటర్ కంపెనీ



**తిరుపతి** కార్పొరేట్ సామాజిక బాధ్యతగా హీరో మోటర్ కంపెనీ వారు తిరుపతి జిల్లా కలెక్టరేట్ నకు హీరో కంపెనీకి చెందిన 10 ద్విచక్ర గ్లామర్ వాహనాలను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని దీని వలన రెవెన్యూ సిబ్బంది ప్రోటోకాల్ విధులు నిర్వహించుటకు ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ బంగ్లా నందు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా హీరో మోటర్ కంపెనీ వారు తిరుపతి జిల్లా కలెక్టరేట్ నకు హీరో కంపెనీకి చెందిన 10 ద్విచక్ర గ్లామర్ వాహనాలను జిల్లా కలెక్టర్ గారికి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణా రెడ్డి సమక్షంలో అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హీరో మోటర్ కంపెనీ వారు మన జిల్లాలో పోలీస్ వారికి సుమారు 200 హీరో మోటర్ ద్విచక్ర వాహనాలను భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణకు, ట్రాఫిక్ తదితర విధుల నిమిత్తం అందజేయడం జరిగిందని, అంతేకాకుండా సెబ్ వారికి 25 ద్విచక్ర వాహనాలను అందించారని గుర్తు చేశారు. తిరుపతి జిల్లా కు వివిధ దేశాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖుల పర్యటనలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ప్రోటోకాల్ విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వాటిని నిర్వర్తించుటకు హీరో మోటర్ కంపెనీ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అందచేస్తున్న ఈ ద్విచక్ర వాహనాలు ఎంతగానో ఉపకరిస్తాయని, ఇలాంటి వాహనాలను అందచేసిన మొట్ట మొదటి కంపెనీ హీరో మోటర్ కంపెనీ అని, వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. హీరో మోటర్ ద్విచక్ర బైక్ కంపెనీ ప్లాంట్ హెడ్ కిరణ్ కుప్లా మాట్లాడుతూ ఇప్పటి వరకు 235 హీరో మోటర్ బైక్ లను కలెక్టరేట్, పోలీస్ యంత్రాంగం కు వారి విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు తమ వంతు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అందజేయడం జరిగిందనీ, తాము సమాజ సేవకు ఉపయోగపడే కార్యక్రమాలకు మరింత సహకారం అందిస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో మోటర్ కంపెనీ, ఏయిర్ బైపాస్ రోడ్డు ఎం.డి పృథ్వీ, బ్రాంచ్ మేనేజర్ బిందు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ఆపరేషన్ సెంటర్, ఎం.ఎల్.సి.పి. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి



**తిరుపతి :** తిరుపతి సిటీ ఆపరేషన్ సెంటర్ (సి. ఓ.సి), మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ (ఎం.ఎల్.సి.పి) భవనాల నిర్మాణ పనులు గడువులోపు సకాలంలో పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరంలోని పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్, రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను గురువారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో స్మార్ట్ సిటీ నిధులతో సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మిస్తున్నారని అన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ వారిని ఆదేశించడం జరిగిందన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ భవనంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సెంటర్ సీసీ కెమెరాల పర్యవేక్షణతో కూడి ఉంటుందన్నారు. ఇచ్చిన గడువు లోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు నిర్మాణాల వద్ద భవన నిర్మాణ ప్లాన్ ను పరిశీలించి, ప్లాన్ కు అనుగుణంగా పనులు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులకు, ఏఈకామ్ ప్రతినిధులకు సూచనలు చేస్తూ పనులు ఆలస్యం కాకుండా వేగవంతం చేసేందుకు ప్రతిరోజు పర్యవేక్షించాలని, పనులు పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజు రిపోర్టును తనకు ఖచ్చితంగా అందజేయాలని ఆదేశాలు జారి చేశారు. అలాగే నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలను ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, ఏఈకామ్ సంస్థ ప్రతినిధి బాలాజీ, అనిల్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి దేవాలయానికి పెరిగిన 33 వేల ఆదాయం



**మద్దికేర** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వారికి 33 వేల రూపాయలు అదనపు ఆదాయం వచ్చింది. గురువారం ఆలయ పరిధిలోని కాలక్షేపం మండపంలో ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ పాలకమండలి అధ్యక్షుడు దస్తగిరి గౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదోని డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మొట్టమొదటి సారిగా ఏడాది పాటు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు బహిరంగ వేలం వేశారు. వేలం పాట దక్కించుకునేందుకు ఆరుగురు పోటీ పడ్డారు. పెరవలి గ్రామానికి చెందిన రంగాపురం నరసింహులు 33 వేల రూపాయలకు హెచ్చు వేలం పాడి వేలం పాటను దక్కించుకున్నాడు. దీంతో ఆలయానికి అదనపు ఆదాయం చేకూరిందని ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ పాలకమండలి అధ్యక్షుడు దస్తగిరి గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఆలయ అర్చకులు కోమండూరి రంగనాథాచార్యులు బృందం,పాలకమండలి సభ్యులు లక్ష్మీరెడ్డి,చిన్న పక్కిరప్ప,జర్రప్ప,నాగన్న,ఆలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల ఆగ్రహం

**- కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రతుల దహనం**



**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రతులను నిరుద్యోగులు దహనం చేశారు. నిరుద్యోగుల ఓట్లతో అధికారం చేపట్టిన 15 రోజులకే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల్లో రూ.4000 నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలపై శ్వేత పత్రం విడుదల చేయకుంటే దాడులు చేస్తామని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మానవతారాయ్ హెచ్చరించారు. నిన్న శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము నిరుద్యోగ భృతి గురించి ఎన్నికల్లో ఎక్కడా హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. కానీ నిరుద్యోగ భృతి గురించి వారి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తావించారని, ప్రియాంక గాంధీ కూడా ఓ సభలో వ్యాఖ్యానించారని నిరుద్యోగులు గుర్తు చేశారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన ఆధారాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని తెలిపారు.

## సర్వదర్శనం కౌంటర్లలో అంకితభావంతో విధులు నిర్వహించాలి

**తిరుపతి :** వైకుంఠద్వార దర్శనం టోకెన్లను ఓర్పుతో, అంకితభావంతో భక్తులకు అందజేయాలని తిరుపతిలోని కౌంటర్లలో విధులు కేటాయించిన నోడల్ అధికారులకు, సిబ్బందికి జేఈవో సదా భార్గవి సూచించారు. తిరుపతిలోని శ్వేత భవనంలో గురువారం 400 మంది డెప్యుటేషన్ సిబ్బందిని ఉద్దేశించి జెఈవో మాట్లాడారు. డిసెంబరు 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠద్వార దర్శనం కోసం దేశవ్యాప్తంగా వచ్చే భక్తులకు నాలుగు లక్షలకుపైగా టోకెన్లు ఇచ్చేందుకు టీటీడీ విస్తృతంగా ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు తదితర సౌకర్యాలను ఆయా కేంద్రాల్లోని నోడల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల ఆధార్ కార్డును ధ్రువీకరించుకుని తేదీల వారీగా వరుస క్రమంలో టోకెన్లు మంజూరు చేయాలని, తేదీలు, స్లాట్లు మార్చుకునే అవకాశం లేదని వివరించారు. తహసీల్దార్లు, పోలీసులు క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. మొత్తం టోకెన్లు పూర్తయ్యే వరకు అన్ని కౌంటర్లలో నిరంతరాయంగా జారీ చేస్తారని చెప్పారు. అనంతరం ఐటి జిఎం సందీప్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టోకెన్ల కేటాయింపు విధానాన్ని డెప్యుటేషన్ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భాస్కర్ రెడ్డి, డాక్టర్ హరనాథ్ రెడ్డి, వెంకట్రమణ, గోవిందరాజన్, రాజగోపాల్, ఆనందరాజు, పద్మావతి, భారతి, రామరాజు, ఇతర హెచ్ఓడిలు సుబ్రమణ్యం, ప్రశాంతి, డెప్యుటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం .** ఏపీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాల మధ్య వేడుకలను నిర్వహించి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. భీమిలి ఎండాడ లా కాలేజివైకాపా పార్టీ కార్యలయంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంఎల్ఏ అవంతిశ్రీనివాసరావు పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కేకే రాజు ఆద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పార్టీ నాయ కులురక్తదానం చేశారు. రాష్ట్రంలో అదికారంలోకి వచ్చి నాటి నుంచి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా జగన్ పాలన అందిస్తున్నారని అన్నారు.

## నవ వధువు మృతదేహం లభ్యం

**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతం బ్రిడ్జి నుండి నూతన జంట గోదావరిలో దూకిన ఘటనలో నవవధువు మృతదేహం లభ్యమైనది.. దీంతో బంధువులు రోదనలు మిన్నంటాయి.. పెళ్ళికొడుకే కొట్టి హత్య చేశాడంటూ బంధువులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలగగా స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించారు..ఈ నేల 15 వతేదీన వివాహం జరగగా. 19 వ తేది రావులపాలెం లో సినిమాకి వెళ్లి తిరిగి తిరిగి వస్తూ పెళ్ళికొడుకే తమ కూతుర్ని చంపేశాడు అంటూ ఆరోపిస్తున్నారు నవవధువు తల్లిదండ్రులు? ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఈ కేసు పై పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు నవవధువు తల్లిదండ్రులు

## గురు దక్షిణామూర్తికి అభిషేక పూజలు

**శ్రీకాళహస్తి** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గురుదక్షిణామూర్తికి అభిషేకం నిర్వహించారు. ముందుగా కలస్థాపన గణపతి పూజ పుణ్య వచనము వరుణ పూజ కలశానికిపుష్పాలతో పూజలు చేసి అభిషేకాలు స్వామివారికి పాలు, పెరుగు, చందనము, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి, అనంతరం స్వామివారిని చక్కగా పుష్పాలతో అలంకరించి, ఆపై దీప నైవేద్యం, అఖండదీపారాధన, నీరాజనా కర్పూర హారతి పట్టారు.

## జనవరి నుంచి వాలంటీర్ల జీతాల పెంపు

**తిరుమల** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తరఫున ఇంటింటికీ సేవలందిస్తున్న వాలంటీర్లకు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు శుభవార్త చెప్పారు. వచ్చే నెల నుంచి వాలంటీర్ల జీతం పెంచుతున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు కానుకగా మంత్రి ఈ ప్రకనట చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కారుమూరి.. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజుకానుకగా వాలంటీర్ల జీతం అదనంగా రూ.750 పెంచనున్నట్లు మంత్రి కారుమూరి చెప్పారు. పెంచిన వేతనాన్ని వాలంటీర్లు వచ్చే నెల 1 నుంచే అందుకుంటారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టిడిపిఅధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పై మంత్రి విమర్శలు గుప్పించారు. వారిద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అందుకే రాష్ట్రంలో జగన్ పాలన పోవాలనిఅంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుండగా.. ప్రతిపక్ష నేతలు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్ మరోసారిఅధికారాన్ని ఏర్పాటు చేస్తారని మంత్రి కారుమూరి ధీమా వ్యక్తం చేశారు

# విద్యార్థులకు దుస్తులు పంపిణి



**తాడేపల్లిగూడెం** విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయటం అభినందనీయమని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే.శాస్త్రి కొనియాడారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలోరిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యా సంస్థలోని ప్రయత్నం క్లబ్ సౌజన్యంతో పట్టణంలోని కోడె వెంకట్రావు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మాగంటి అన్నపూర్ణమ్మ ఉన్నత పాఠశాల, పెంటపాడులోని జడ్పి ఉన్నత పాఠశాల, పోస్ట్ బేసిక్, ఎస్టీవిఎన్ పాఠశాల, కె.పెంటపాడులోని జడ్పి ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ లు శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించటం గొప్ప విషయమని, భవిష్యత్తులోనూ ఇదే పంథాతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఇంటర్ మార్కులతోపాటు జె.ఈ.ఈ ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకులు సాధిస్తే దేశవ్యాప్తంగా ఉన్న నిట్ విద్యా సంస్థల్లో సీట్లు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రేమను పంచి శాంతిని బోధించిన ఏసుక్రీస్తు

**- ముఖ్య అతిథులుగా సమర్ది రఘునాథ్ పెట్టెలి.సుష్మిత**



**అరకులోయ** ప్రేమను పంచి శాంతిని బోధించిన కారణజన్ముడు ఏసుక్రీస్తు అని శాంతి,కరుణ,సహనం, ప్రేమ సహోదరత్వానికి దోహదం చేస్తాయని దైవజనులు సం అబ్రహాం పెట్టెలి జోషఫ్(శుక్ర) అన్నారు. అరకు నియోజకవర్గ హుకుంపేట మండలము రంగశీల పంచాయితి ఒంటిపాక గ్రామంలో సంఘ సభ్యులు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ నిర్వహించారు.ఈసందర్భంగా సం.అబ్రహాం పెట్టెలి జోషఫ్ (సుక్ర)మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రతి కుటుంబంపై మెండుగా ఉండాలన్నారు. దేవుడు లోకానికి వెలుగువై.ఉన్నాడు దైవజనులు గంజాయి స్టీఫెన్ సూరిబాబు మాట్లాడుతూ నిన్ను వలె నీపొరుగు వారిని ప్రేమించు అనే బైబిల్ వాక్యాన్ని బట్టి మనకు ఉన్న దానిలో ఇతరులకు సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు వైసిపి.ఎమ్మెల్యే పెదలబుడు మాజీ సర్పంచ్ వైసిపి సీనియర్ నాయకులు అభ్యర్ధి సమర్ది రఘునాథ్ పద్మపురం సర్పంచ్ పెట్టేలి సుష్మిత సంఘ.సభ్యులకు ఒంటరి మహిళకు వృదులకు చీరలు రగ్గులు పంపిణీ చేసారు ఈకార్యక్రమం అర్మ పంచాయితి మాజీ ఎంపిటిసి రాందాసు కంద్రునీ పంచాయితీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ అనంతరం ప్రేమవిందును ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ ,వైసిపి,వైయస్ కుటుంబ పాలనలో నంద్యాలలో మైనార్టీలకు ఉన్నతపదవులు

**- మైనార్టీ లకు పెద్ద పీటవేసిన శిల్పా కుటుంభం.**

**- నంద్యాలలో మైనార్టీలు వైసిపి కే మొగ్గుచూపుతున్నారా..?**

**నంద్యాల** రాష్ట్రంలో సంచనాలకు పేరు పెట్టింది నంద్యాల.నంద్యాల అడ్డా మైనార్టీల అడ్డా అంటూ పార్టీల అధిష్టానాలు చెప్పుకుంటున్నాయి.మైనార్టీలు అధికంగా వుండడంతో పార్టీలు అధికశాతం మైనార్టీ నాయకులకే టికెట్టు ఇస్తూ వచ్చింది .తెలుగుదేశం పార్టీ అధికారం వున్నసమయంలో నంద్యాల లో మైనార్టీలకు పెద్దపీట వేసింది.మూడుసార్లు మైనార్టీ నాయకులకు ప్రజలు పట్టం కట్టారు.రాజకీయాల్లో పెను మార్పులు సంభవించాయి.2004 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఊహించని విధంగా భారీ మెజారిటీతో డాక్టర్. వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.ఎన్నికల ముందు మైనార్టీలకు పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మైనార్టీలకు ఉన్నత పదవులు ఇచ్చారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల కాంగ్రెస్ పార్టీలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థి గా సామాన్య కార్యకర్త గా వున్న మగ్బుల్ హుస్సేన్ కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చారు.

మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్.ఎం.డి నౌమాన్ పొందారు.అంచెలంచెలుగా నౌమాన్ కీలక పదవులు పొందారు.కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకున్న మరో మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ కు వక్ఫ్ బోర్డ్ పదవి లభించింది.డాక్టర్ వైయస్సార్ ఆశీస్సులతో 2004 లోరాజకీయాల్లో ప్రవేశించిన శిల్పా మోహన్ రెడ్డి నంద్యాల ఎమ్మెల్యే గా గెలుపొంది మైనార్టీ లకు పెద్ద పదవులు వచ్చేందుకు కృషిచేశారు.శిల్పా సేవాసమితి ద్వారా ఎందరో మైనార్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఒకరిపై ఆధార పడకుండా వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నారు.పేద మైనార్టీ ల వివాహాలకు తోచినసహాయం అందించారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విధి వక్రీకరించడం తో హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందారు.తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమారుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైసిపి పార్టీ నీ స్థాపించి రాజకీయాల్లో సంచలనం సృష్టించారు.తండ్రికి తగ్గ తనయుడు లా మైనార్టీ లు రాజకీయంగా ఎదగాలని మైనార్టీలకు ఉన్నతపద వులు వచ్చేందుకు కృషి చేశారు. ఈ నేపథ్యంలోనే తండ్రి శిల్పా మోహన్ రెడ్డి తరహాలోనే ఎన్నికల్లో గెలుపొందిన శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మైనార్టీ లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. వైసిపి పార్టీని ,శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న కొందరు మైనార్టీలు అందలం ఎక్కారు.ఎమ్మెల్సీ గా ఇషాక్ బాషా, సాధారణ కార్యకర్త అయిన మాబున్నిసా కు నంద్యాల మున్సిపల్ చైర్మన్ పదవి లభించింది.ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు గా డి.కే. హాభి బుల్లా కు అవకాశం అందివచ్చింది.కూరగాయల మార్కెట్ అధ్యక్షులు మార్కెట్ కలాం కు చిన్న పరిశ్రమల బోర్డ్ మెంబర్ పదవి లభించింది.ఇలా కాంగ్రెస్, వైయస్ కుటుంభం,శిల్పా కుటుంబం మైనార్టీ లకు పెద్ద పీట వేసింది.వైసిపి పార్టీ అధికారం లోకి వచ్చిన రెండేళ్ల తర్వాత వచ్చిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు విజయ దంకా మోగించడం,మైనార్టీలు అధికంగా గెలవడంతో ముఖ్యమంత్రి దృష్టిలో పడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్లు మైనార్టీలకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో చైర్మన్లు గా మైనార్టీలకు వరించింది.నంద్యాలలో ఎందరో మైనార్టీలకు ఉన్నత పదవులు ఇచ్చారు.మరో వైపు వైసిపి పార్టీ లోనే మైనార్టీ లకు ఉన్నత పదవులు ఇచ్చారని మైనార్టీల లో బలంగా నాటు కుంది.మైనార్టీ ల చూపు వైసిపి వైపే వున్నట్లు మైనార్టీలు చర్చించుకోవడం విశేషం.ప్రధానంగా మైనార్టీ లకు టికెట్టు కేటాయిస్తే ఆర్య వైశ్య,బలిజ, బ్రాహ్మణులు,నాయి బ్రాహ్మణులు ఓట్లు వేస్తారో లేదో పార్టీల అధిష్టానాలు ఆలోచనలు చేయాలని మేధావులు కోరుతున్నారు.రాజకీయ సమీకరణలో భాగంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి అధిష్టానం ఒకవేల మైనార్టీలకు సీటు కేటాయిస్తే అధికశాతం మైనార్టీలు వైసిపి వైపే మొగ్గు చూపుతారని తెలుస్తోంది.నంద్యాల లో టికెట్ల లొల్లి మొదలైంది.అన్ని పార్టీ ల అధిష్టానాలు ఆలస్యం చేయకుండా అభ్యర్థులను ప్రకటిస్తే,కార్యకర్తలు అయోమయంలో పడకుండా ఉంటారు. నంద్యాలలో ఇప్పటివరకు ఏ పార్టీ మైనార్టీలకు పెద్దపీట వేసిందో ఓటర్లు ఆలోచించుకోవాలి.అన్ని పార్టీల్లో అధిష్టానాలు నిర్ణయం ఎలా తీసుకుంటారో వేచిచూద్దాం.

## ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను

# నిరసిస్తూ నేడు నిరసన

**- వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపు**



**జగిత్యాల :** పార్లమెంట్ లో స్మోక్ బాంబ్ అంశంపై చర్చించాలని పట్టుబట్టిన విపక్షాల సభ్యులను కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి, ఏకపక్షంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, ఇండియా కూటమి పక్షాన జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిరసన కార్యక్రమంచేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణినీ నిరసిస్తూ, ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించేందుకు చేపట్టే నిరసన కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్య వాదులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

# విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం రోజున 8వ తరగతి విద్యార్థులకు ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర,వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప,విద్యా కమిటీ చైర్మన్ రఘు లు ట్యాబులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా కానుక పథకం ద్వారా స్కూల్ డ్రెస్,బ్యాగ్,పుస్తకాలు,షూ తదితర వాటిని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని వారు తెలియజేశారు.నాడు-నేడు మరియు జగనన్న విద్యా కానుక,దీవెన,అమ్మ ఒడి తదితర పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని వారు తెలియజేశారు. కావున విద్యార్థులందరూ ఈ పథకాలను వినియోగించుకొని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తేరప్ప,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరినగరం గ్రామంలో ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రుద్రవరం** రుద్రవరం మండలంలోని హరినగరం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం వైసీపీ నాయకుడు సవరం నాగ ముని ఆధ్వర్యంలో గ్రామంలోని కమ్యూనిటీ హాల్లోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సవరం నాగ ముని మాట్లాడుతూరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలకాలంఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, గ్రామ పొదుపు ఐక్య సంఘం అధ్యక్షురాలు శీలం రాణి పలువురు గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక విద్యార్థికి సత్కారం



**పాములపాడు :** మండల కేంద్రమైన పగిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి చిన్న కు ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో ఖో అసోసియేట్ చైర్మన్ పి నాగిరెడ్డి జడ్పిటిసి సభ్యులు దివ్య నేడు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన సందర్భంగా ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని నిర్మించుకోవాలని తెలుపుతూ విద్యార్థికి క్రీడా దుస్తులను అందజేశారు ఈనెల 28వ తేదీ నుండి పుంగనూరు చౌడేపల్లి యందు జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ ఉంటుందని అనంతరం రంగారెడ్డి జిల్లాలోని 2024 జనవరి 7వ తేదీ నుండి 11 తేదీ వరకు జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు పిడి కృష్ణ తెలిపారు శ్రీశైలం నీటిమంపు గ్రామమైన దేవమడకు నిరాసు లైన రహంతుల్లా మాబి ల కుమారుడైన స్థానిక సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహంలో చదువుతూ జాతీయ కబడ్డీ కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మధుసూదన్ రావు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ షబానా, మురళీమోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పేరుమళ్ళ శేషన్న, సచివాలయం కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, ఈ ఓ ఆర్ డి నాగేంద్రయ్య, పిడి కృష్ణ, క్రీడా శ్రీ టి పితంబర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జననేత జగనన్న జన్మదినం

# రాష్ట్ర ప్రజలకు పండుగ దినం

**- ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.**



**నంద్యాల** జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగ దినం అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజానికానికి ఒక పర్వదినం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను, పారదర్శక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలను చేర్చిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. ప్రతి గడపలో ప్రతి ఇంటిలో జగనన్నను ఒక సభ్యునిగా ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, ఒక మామయ్యగా చూసుకుంటున్నారన్నారు. ప్రజందరిచల్లని దీవెనలతో రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్నారని తెలిపారు. ప్రతి గడపగడపలో జగనన్న పేరును తలుచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అధికార పీఠాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎఅ ఇషాక్ బాషా,రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మబ్బున్నిసా,రాష్ట్ర బెస్త సంగం డైరెక్టర్ చంద్ర శేఖర్,రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్,ఓూఇ డైరెక్టర్ కాజీ అబ్దుల్ కలాం.రామలింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్,పామ్ శవాలి,నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య,జకీర్ హుషేన్ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు టివి రమణ క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ కారు రవికుమార్,మున్సిపల్ కౌ న్స్ లర్స్,కోఆప్షన్ నెంబర్లు వార్డు ఇన్చార్జిలు వైసీపీ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి

**- మండల నాయకులు దేశాయి ప్రహల్లద చారి సర్పంచ్ పాల్ దినకర్**

**- కౌతాళంలో భారీగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**



**కౌతాళం** వైసీపీ స్థానిక కార్యాలయంలో శ్రీ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తల మధ్య కోలాహలంగా భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో పయనిస్తూ. పాదయాత్రలో ప్రజల బాధలు తెలుసుకుని ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల్లో భాగంగా. రైతు భరోసా. వైఎస్సార్ సున్నా వడ్డీ. వైయస్ఆర్ ఆసరా. వైఎస్సార్ చేనేత నేస్తం. కాపు నేస్తం. అమ్మబడి. వైయస్సార్ చేయూత. జగనన్న తోడు. శ్రీ జగనన్న ఇళ్ల స్థలాలు. ఇలా అనేక సంక్షేమ పథకాలు కరోనా వైరస్ సమయములో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా. తండ్రి బాటలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి ఏకైక నాయకుడు శ్రీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని మండల నాయకులు ప్రహ్లాద చారి, సర్పంచ్ పాల్ దినకర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాట్లాడుతూ వై ఎస్ ఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత అని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రం లోని .వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను,వారి అడుగుజాడల్లో నడవాలని వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు నాయకులకు కోరారు. కార్యకర్తలు మధ్య ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ప్రహల్లద. చారి,సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య ,ఉప ఎంపీపీ బుజ్జి స్వామి, చౌదరి బసవ, కబడి వీరేష్, బీమా యూత్ బిమేష, సమాద్, వెంకట రామ రాజు, వడ్డే రాముడు, తదితరులుభారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో మావోయిస్టుల హల్ చల్



**బీజాపూర్** భారత్ బంద్ కు ముందు మావోయిస్టులు మూడు రాష్ట్రాల్లో విధ్వంసం సృష్టించారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఆంధ్రప్రదేశ్ లోని ఛట్టి, సుక్మాలోని కొంటా ప్రాంతంలో కాల్పులు. చోటు చేసుకున్నాయి. కొంట బీజేపీ నేత సుభాష్ చతుర్వేది వాహనంపై రాళ్ల దాడి జరిపారు.

బీజాపూర్ జిల్లా భైరామ్గఢ్-బీజాపూర్ మధ్య రహదారిపై చెట్లను నరికి అడ్డుగా వేసారు. బెల్చర్ సమీపంలో జాతీయ రహదారిపై ఘటన జరిగింది. దాంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. బస్సులు, వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. జాతీయ రహదారిపై మావోయిస్టులు బ్యానర్లు, కరపత్రాలు వదిలిపెట్టారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో రెండు ట్రక్కులను, ఆంధ్రఆర్టీసీ బస్సును దగ్ధం చేసారు.చింతూరు మండలానికి సరిహద్దును గల ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో రాత్రి సుమారు 7:30 గంటలకు జగదల్పూర్ నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సును( ఆసీర్ గూడెం) గ్రామనీ వద్ద మావోయిస్టులు నిలిపివేసి దగ్ధం చేసారు. అలాగే మరో రెండు ట్రక్కులను డీజిల్ పోసి దగ్ధం చేసారు.

## కరెంట్ బిల్లుల ఎగవేతలో సిద్ధిపేట ఫస్ట్

ఆయన ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా ఆయన శాసనసభలో చర్చలోనే ఉండిపోయారు. ఈ క్రమంలో మధ్యాహ్నం ఫ్లైట్ మిస్ కావడంతో మరో విమానం కోసం సీఎంవో ప్రయత్నించింది. కాగా, ప్రస్తుత పరిణామాలతో ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం, సభలోనే ఉండాలని నిర్ణయించుకున్నారు.

## విద్యుత్ శాఖ అప్పుల లెక్క ప్రమాదకరం

పరిస్థితుల పైన ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించింది. రాష్ట్రంలో విద్యుత్ రంగం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో), విద్యుత్ సరఫరా సంస్థ (ట్రాన్స్ కో), ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థలకు ఉన్న 81 వేల కోట్ల రుణాలు, రూ 50 వేల కోట్లకు పైగా నష్టాలు, గత తొమ్మిదిన్నారేళ్లలో తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. దీని పైన సభలో చర్చ ప్రారంభమైంది. నాటి మంత్రి జగదీశ్ రెడ్డి 2014 నాటికి జూన్ 2 నాటికి నాలుగు విద్యుత్ సంస్థల ఆస్తులు రూ 44,344 కోట్లు కాగా, రూ 22,423 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు వివరించారు.

### అప్పులు - ఆస్తులు

ప్రస్తుతం విద్యుత్ రంగ ఆస్తులు రూ 1,37,570 కోట్లుగా కాగా, అప్పులు రూ 81,516 కోట్లు ఉన్నాయని చెప్పారు. తమ హయాంలో విద్యుత్ సరఫరా నాణ్యతను పెంచామని..24 గంటల విద్యుత్ అందించామని జగదీష్ రెడ్డి చెప్పుకొచ్చారు. చర్చలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సస్ జగదీష్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పురోగతి, అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి, సేవారంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముకని అన్నారు. మొత్తంగా చూస్తే ఆర్థిక, నిర్వాహణ పరంగా విద్యుత్ రంగం పరిపుష్టిగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరమని అన్నారు.

### ప్రమాదకరం

రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, డిస్కంలు రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలను డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ఉందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగ దీసిందని, దీంతో రోజువారి విద్యుత్ మనుగడకు భారీగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్న వాటిని అధిగమించి నాణ్యమైన విద్యుత్‌ను అందించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## ఏపీ ఎన్నికలపై ఈసీ తొలి అడుగు

ఈఆర్వో, ఏఈఆర్వో, తహసీల్దార్, బ్లాక్ డెవలప్ మెంట్ అధికారుల వరకూ ఈసీ నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. వీరితో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, డెవలప్మెంట్ అథారిటీలకు కూడా ఇవి వర్తిస్తాయని పేర్కొంది. పోలీసుశాఖలోనూ సబ్ ఇన్ స్పెక్టర్ స్థాయి నుంచి అదనపు డైరెక్టర్ జనరల్ స్థాయి వరకూ ఈసీ మార్గదర్శకాలు వర్తింపచేయాలని పేర్కొంది. ఇలా చేపట్టిన బదిలీలు, పోస్టింగ్ లకు సంబంధించిన నివేదికను 2024 జనవరి 31లోగా తమకు సమర్పించాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లు, ఎన్నికల అధికారుల్ని ఈసీ ఆదేశించింది. దీంతో ఈసీ మార్గదర్శకాల ప్రకారం ఆయా రాష్ట్రాలు అధికారుల బదిలీలు, పోస్టింగ్ లు చేపట్టబోతున్నాయి.

## విద్యుత్ రచ్చ

నుంచి ఎన్నికైన వారే గత తొమ్మిదేళ్లు తెలంగాణను పాలించారు. బీఆర్ఎస్, ఎంఐఎం వేరు కాదు.. ఇద్దరూ కలిసే పాలించారు. విద్యుత్ కోతలపై ధర్నాలు చేశారా? అని జగదీశ్ రెడ్డి అడిగారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నాయని సబ్ స్టేషన్ వద్ద రైతులు ధర్నా చేశారు. ధర్నాల వార్తల క్లిప్పింగులు ఇవిగో.. పరిశీలించుకోండి అంటూ పేపర్ క్లిప్స్ చూపించారు సీఎం రేవంత్. కొత్త ఎమ్మెల్యే అంటూ అధికార పక్షానికి చెందిన ఓ ఎమ్మెల్యేను అక్బరుద్దీన్ వ్యాఖ్యానించడంపై రేవంత్ అసహనం వ్యక్తం చేశారు. అక్బరుద్దీన్ సహచర ఎమ్మెల్యేలను గౌరవించాలన్నారు. సభలో ప్రస్తుతం 57 మంది కొత్తగా ఎన్నకైన ఎమ్మెల్యేలు ఉన్నారు. అధికారంలోకి రాగానే అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ చేశామన్నారు రేవంత్. ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అక్బరుద్దీన్ కేవలం ఎంఐఎం అధినేత మాత్రమే.. ఆయనను తాము ముస్లిం ప్రతినిధిగా చూడట్లేదన్నారు సీఎం రేవంత్. చాంద్రాయణగుట్టలో హిందువులు కూడా ఆయనకు ఓటు వేశారు. మాకు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే తేడా లేదు. తాము అజారుద్దీన్ కు టికెట్ ఇస్తే అక్బరుద్దీన్ ఓడించే ప్రయత్నం చేశారు. షబ్బీర్ అలీని ఎంఐఎం ఓడించాలని చూసింది. బీఆర్ఎస్ దుర్మార్గాలు మిత్రపక్షమైన ఎంఐఎంకు కనిపించలేదా? అని ప్రశ్నించారు సీఎం రేవంత్.బీఆర్ఎస్ ప్రొగ్రెస్ రిపోర్టు మాత్రమే చదువుతున్న అక్బరుద్దీన్‌కు లోపాలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాన్ని అదే పనిగా ఎంఐఎం పొగుడుతూ ఉంటే వినేందుకు తాము సిద్ధంగా లేమన్నారు సీఎం రేవంత్. తెలంగాణ ప్రజలు మీ మిత్రపక్షం బీఆర్ఎస్ ను ప్రతిపక్షంలో కూర్చొబెట్టారన్నారు. బీఆర్ఎస్ తరపున ఎంఐఎం వకాల్తా పుచ్చుకుంటోందని ప్రశ్నించారు. మైనార్టీల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో ఎంఐఎం కూడా ఉంది ఆ ప్రభుత్వంలో తప్పులకు ఎంఐఎం బాధ్యత కూడా ఉంటుందన్నారు. ఈ క్రమంలో మజ్లిస్, బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ వెల్‌లోకి దూసుకొచ్చారు. దీంతో గందరగోళం మధ్యనే సీఎం ప్రసంగాన్ని కొనసాగించారు. ఎంఐఎం కథ చెప్పాలంటే పెద్ద చరిత్రే ఉందన్నారు. ఎంఐఎం సీనియర్ నేత పరిపక్వంగా మాట్లాడాలంటూ అక్బరుద్దీన్ కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.సీఎం వ్యాఖ్యలకు అక్బరుద్దీన్ స్పందిస్తూ.. రేవంత్ విద్యుత్ బిల్లుల బకాయిలపై మాట్లాడుతున్నారా? విద్యుత్ శాఖ అప్పులపై మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. దీనికి రేవంత్ సమాధానమిస్తూ సిద్దిపేటలో హరీశ్ రావు, గజ్వేల్‌లో కేసీఆర్, హైదరాబాద్ సౌత్‌లో అక్బరుద్దీన్ బాధ్యత తీసుకుని విద్యుత్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వానికి సహకరిస్తే విద్యుత్ శాఖ అప్పుల ఊబిలో నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. మరోవైపు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా సూచనలిస్తారని శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సభలో ఎలా ఉండాలో కొత్త వాళ్లకు సీనియర్ సభ్యులు చెప్పాలన్నారు. సభా నాయకుడి గురించి అక్బరుద్దీన్ అఖల్ ఉందా? అని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. సీనియర్ సభ్యులు హుందాగా మసులుకోవాలంటూ అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం భట్టి.

## కుల్సుంపురా పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్య

**హైదరాబాద్** పశ్చిమ మండలం కుల్సుంపురా పోలీసు పరిధిలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గోపి హోటల్ సమీపం లో ఉన్న నీర్మానుష్య ప్రాంతంలో నిందితుడు గోపి, అనిల్ అనే మాజీ రౌడీ షీటర్ ను కాల్చిచంపినట్లు సమచారం పోలీసులకు అందింది. దాంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రాంభించారు. అనిల్ మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఒస్మానియా ఆసుపత్రికి తరలించి, నిందితుని కోసం గాలిస్తున్నారు ...

## కిడ్నాప్ ..ఆపై దాడి

**తిరుపతి** గ్యాంబ్లింగ్ నిర్వాహకుల సమాచారం పోలీసులకు ఇచ్చాడని ఆటో డ్రైవర్ నీ కిడ్నాప్ చేశారు. దాడి చేసి మృతి చెందాడని భావించి అక్కడే వదిలేశారు. తిరుపతి రూరల్ మండలం, గొల్లపల్లిలో జరిగిన ఘటనగురించి బాధితుని భార్య సుజాత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ కు చెందిన గణేష్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. వారం క్రితం రామచంద్రాపురంలో పేకాట ఆడుతున్న ముఠానుపోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నట్లు ఆటో డ్రైవర్ గణేష్ సమాచారం ఇచ్చాడని గ్యాంబ్లింగ్ ముఠా రెండు రోజుల క్రితం గణేష్ ను కారులో కిడ్నాప్ చేశారు. తిరుపతి రూరల్ మండలం, గొల్లపల్లి దగ్గరదాడి చేసి మృతి చెందాడని భావించి పరారయ్యారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాధితుడిని రుయా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. గణేష్ పరిస్థితివిషమం ఉందని భార్య సుజాత తెలిపింది. తన భర్త ప్రాణాలకు గ్యాంబ్లింగ్ నుంచి హాని ఉందని పేర్కొంది. గ్యాంబ్లర్స్ ను అరెస్ట్ చేసి న్యాయం చేయాలని సుజాత కోరింది.

## కిడ్నీ రోగికి మంత్రి రోజా సహాయం

**విజయవాడ** ఏపీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా మంత్రి రోజా పేదలకు ప్రైజ్లు ఇచ్చారు. శాంటాక్లాజ్ వేషంలో ఓ నిరుపేద ఇంటికి వెళ్లి కానుకలు ఇచ్చారు. విజయవాడలోని వాంబే కాలనీకి చెందిన నాగరాజు అనేదివ్యాంగుడి భార్యకు కిడ్నీ పాడవటంతో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి రోజా ఆ కుటుంబానికి 2లక్షల ఆర్థిక సాయం అందించారు.

## మహిళలకు ఉచితంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం

**- మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విన్నపం**

**- విశ్వహిందూ పరిషత్ సభ్యులు మారుతి మోహన్**



**కౌతాళం** ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కార్యక్రమానికి తల్లిదండ్రులు అమ్మాయిలను మహిళలను ప్రోత్సహించి సహకరించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు మారుతి మోహన్ ఎంపీడీవో సుబ్బరాజుపేర్కొన్నారు గురువారం మధు ఉచిత కుట్టు మిషన్ ప్రారంభోత్సవం జరిగినది. ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి కృష్ణంరాజు ట్రస్టు సభ్యులు రామలింగప్ప ,అరుణకుమారి ఎంపీడీవో సుబ్బరాజు ,వైసిపినాయకులు గురు రెడ్డి, హాజరయ్యారు ముందుగా సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పేద మహిళలు, అమ్మాయిలు , కుట్టు మిషన్ ఎంబ్రాయిడరీ మూడునెలల వరకు ఉచితంగా నేర్చుకుని వారి కుటుంబ పోషణకు దోహదపడాలని కోరారు. ప్రతి ఒక్కరు సహకారంతో ముందుకు రావాలని, తాము స్వయం శక్తిగా ఎదగాలని సూచించారు. ఎకల్ గ్రమోర్ధన్ వారికికృతజ్ఞతలు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ చౌదరి బసవ ,కృష్ణ చైతన్య, వెంకటేష్ , బద్రి మరియు మహిళలు అమ్మాయిలు, తదితరులు ప్రారంబొత్సవం లో పాల్గోన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో దహనం

**హైదరాబాద్** కాంగ్రెస్ మేనిఫెస్టోలో నాలుగు వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి ఇప్పుడు మాట తప్పే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని నిరుద్యోగ జెఏసి ఛైర్మెన్ మానవతా రాయ్ మండిపడ్డారు.ఓయూఆర్ట్స్ కళాశాల వద్ద నిరుద్యోగ విద్యార్థులు మేనిఫెస్టో పత్రాలను దహనం చేశారు.ఈ సందర్భంగా మానవతా రాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో 4000 నిరుద్యోగ భృతి ఇస్తామని పెట్టిఇప్పుడు మాట తప్పే ప్రత్నం చేస్తూ మంత్రులు నిన్న అసెంబ్లీలో మాట్లాడదాన్ని తప్పు పట్టారు.నిరుద్యోగుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోని వచ్చింది అది మర్చిపోతే నిరుద్యోగులు మళ్ళీ గద్దె దింపేప్రయత్నం చేస్తారని హెచ్చరించారు.వెంటనే వచ్చే నేలనుండి 4000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి,దాంతో పాటు రెండు లక్షల జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి.లేని పక్షంలో నిరుద్యోగుల అధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు.

## వైన్ షాప్ వద్దంటూ కాలనీ వాసుల అందోళన

**రంగారెడ్డి** గత వారం రోజులుగా నూతనంగా వెలిసిన వైన్ షాపు ను ఇక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని శ్రీరమన కాలనీవాసులు ఆందోళనచేపట్టారు. హస్తినాపురం డివిజన్ శ్రీరామన కాలనీలో నూతనంగా మద్యం షాపు ఏర్పాటు చేశారు. అయితే కాలనీ మధ్యలో వైన్స్ పెట్టడాన్ని కాలనీవాసులు వ్యతిరేకిస్తున్నారు. మద్యం మత్తులో ఎవరైనాఏదైనా చేస్తే మా పరిస్థితి ఏంటి అంటూ మహిళలు నిరసన చేపట్టారు. వెంటనే దీన్ని తొలగించాలంటూ నల్ల బ్యాచ్ లు ధరించి కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీకి అనుకొని ఉన్ననందనవనంలో గతంలో మైనర్ బాలికను గంజాయి మత్తులో అత్యాచారం చేసిన ఘటన అందరికీ తెలిసిందని వారు ఆరోపించారు . కాలనీకి ఆనుకొని ఇలాంటి మద్యం షాపు ఏర్పాటు చేయడం మహిళలకు చిన్నారులకు చాలా ఇబ్బందికరంగా మారిందని, వెంటనే తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## మెడకు ఉరితాళ్లు బిగించుకుని అంగన్వాడీ నిరసన

**బనగానపల్లె** కోవెలకుంట్ల పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఏదుట అంగన్వాడీ వర్కర్స్ వినూత్న నిరసనకు దిగారు.మెడకు ఉరితాళ్లు బిగించుకొని నిరసన వ్యక్తం చేసారు. వేతనాలు పెంచేంతవరకు ఈఉద్యమాన్ని ఆపేదే లేదని ఎన్నికల ముందు వైసీపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆటవీ శాఖ అధికారులపై శివస్వాముల మండిపాటు

**నంద్యాల** ఆత్మకూరు అటవీశాఖ డివిజన్ ఫారెస్ట్ అధికారుల పై శివ స్వాములు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్ నుండి 3 వాహనాలలో శ్రీశైలం వెళుతున్న శివ స్వాముల వాహనాలను బైనూటి చెక్ పోస్టగ్గర ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసారు.కారులో వున్న శివస్వాములు వెంకటాపురం లో దిగి నల్లమల అడవి ప్రాతంలో నడక మార్గం లో బయలుదేరారు. రిజర్వ్ ఫారెస్టు ద్వారా వెళ్లారన్న అనుమానంతో వాహనాలను సీజ్ చేశామని అధికారులుఅంటున్నారు. గత రెండు రోజులనుండి స్వాముల ఇడుముడి కారులోనే వుండటంతో ఫారెస్ట్ అధికారుల తీరుపై హిందూ ధార్మిక సంఘాలు మండిపడుతున్నాయి

## ఐదు ఇళ్లల్లో దొంగల హల్ చల్

**జగిత్యాల** జగిత్యాలపట్టణంలోని బ్రహ్మణవాడలో దొంగలు హల్చల్ చేశారు. తాళాలు వేసి ఉన్న అయిదు ఇళ్లలో చోరికి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాల్లో ఉన్న 8 తులాల బంగారం, 60 వేల నగదు, సీసీ కెమెరాల డీవీఆర్ను సైతం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమీపంలో ఉన్న సీసీ ఫుటేజీల ఆధారంగా విచారణ జరుపుతున్నారు.

## ఆరు హత్యల కేసులో కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు

**నిజామాబాద్** ఆరు హత్యల కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు నిందితులు ముగ్గరిని మూడు రోజుల కస్టడీ కి తీసుకున్నారు. మాక్లూర్ మండలం మదన పల్లికి పోలీస్ రెవెన్యూ, ఫోరెన్సిక్ అధికారులు చేరుకున్నారు. ప్రసాద్ మృత దేహం వెలికితీసి, పంచనామ నిర్వహించారు. ప్రసాద్ భార్య రమణి మృత దేహం ఇంకా లభ్యం కాలేదు. రమణి మృత దేహం కోసం వివరాలు సేకరిస్తున్నారు.

## క్రషర్ బ్లాస్టింగ్‌తో ఇళ్లకు బీటలు

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా పొనుగోడు లోని స్టోన్స్ క్రస్సర్ లో అర్ధరాత్రి బాంబు బ్లాస్టింగ్ కావడం కలకలం రేపింది. గూడూరు మండలం పొనుగోడు గ్రామ శివారు లోని రేణుక స్టోన్స్ క్రస్సర్ లో ఉద్రిక్తత నెలకొంది. తమ గ్రామానికి ప్రమాదం జరుగుతుందని రేణుక క్రస్సర్ యాజమాన్యాన్ని గాజులగట్టు గ్రామస్తులు అడ్డగించారు.

బాంబు పేలుళ్ళకు భయంతో ఇళ్ల లో నుంచి రోడ్లపైకి పరుగులు తీసారు.భారీ పెలుళ్ళకు ఇల్ల గోడలకు బీటలు, నెర్రలు పడ్డాయి. భారీ బండారాళ్లకు పెద్ద పెద్ద రంధ్రాలతో ప్రధాన రహదారులు నాశనమయ్యాయి. మిర్చి పత్తి మొక్కజొన్న పంట పొలాలలో భారీ బండారాళ్ళు ఎగిరి పడడంతో భారీ పంట నష్టం వాటిల్లింది.నెక్కొండ రహదారి పక్కనే క్రషర్ ఉన్న పేలుళ్ళ చోటుచేసుకోవడం తో భయం భయం తో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. బ్లాస్టింగ్తో దూలి దుమ్ముతో గాజులగట్టు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం రాత్రి క్రషర్ వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగారు. పేలుడు కారణంగా దాదాపు 25 ఇళ్లకు బీటలువారాయి

## కొలిమిగుండ్లలో ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన అన్నారు. అలాగే బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఆయన తనయుడు కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త పేరం ఆదిరెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురెడ్డి, మొలక రాజారెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రగుడి కంబగిరి స్వామి, కల్వటాల తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, వెంకటసుబ్బయ్య ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లోన్ యాప్ వేధింపులకు యువకుడు ఆత్మహత్య

**హైదరాబాద్** లోన్ యాప్ వేధింపులు భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మధురనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఎల్లారెడ్డి గూడా లో శివ (29)అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈస్ట్ గోదావరికి చెందిన శివ, తన తల్లిదండ్రులతో ఎల్లారెడ్డి గూడా లో నివాసం ఉంటున్నాడు. పలు లోన్ యాప్స్ లో లోన్ లు తీసుకున్న శివ, తిరిగి చెల్లిండంలో విఫలమయ్యాడు. దాంతో లోన్ సిబ్బంది శివనుబెదిరించడం ప్రారంభించారు. దాంతో శివ ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు లేనిదీ చూసి గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు శివ మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు.

## పోలీసులు పట్టించుకోవడం లేదు

**- నీళ్ల ట్యాంక్ ఎక్కి మహిళా నిరసన**



**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండల కేంద్రంలో పోలీసు అధికారులు తీరును నిరసిస్తూ నీళ్ల ట్యాంక్ ఎక్కి ఆందోళనకు దిగింది. గుజ్జ అచ్చమ్మ అనే మహిళ..తన కొడుకుపై దుండగులు హత్యయత్నం చేయడంతో చావుబతుకుల్లో ఉన్నడని కన్నీటి పర్యంతమయ్యింది..ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతున్నా పోలీసులు పట్టించుకువడం లేదని న్యాయం జరిగేంత వరకు ఆందోళన విరమించనని ట్యాంక్ పైనే బైఠాయించింది...విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించింది

## ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారు

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హైదరాబాద్** ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ లో నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. నెలకు 4 వేల భృతి హామీ ఇచ్చారు. ఇప్పుడు నిరుద్యోగ భృతి పై మాట మార్చారు. ఇవ్వడం లేదని అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటించారు. రైతులు రెండు లక్షల రుణం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ధాన్యం కు మద్దతు ధర తో పాటు రు.500 బోనస్ ఇస్తామన్నారు.ఈ మూడు హామీలపై కాంగ్రెస్ మాట తప్పింది.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తాము.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అయన అన్నారు.

## మావోయిస్టుల భారత్ బంద్ పిలుపు

**- భద్రతా దళాల అప్రమత్తం**

**భద్రాద్రి కొత్తగూడెం** మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలయాసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టు లు విద్వంసాలకు పాల్పడకుండా భద్రాద్రి ఏజెన్సీలో భద్రతా దళాలు భారీగా కూంబింగ్ చేపట్టాయి.

విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి వచ్చీపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి కొత్త వ్యక్తుల నుండి వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ–ఛత్తీస్ ఘడ్ అడవులను జల్లెడ పడుతున్నారు. భారత్ బంద్ విజయవంతం చేయాలని గత కొంత కాలంగా సరిహద్దు రాష్ట్రమయిన చత్తీస్గఢ్ లో వరుస దాడులకు పాల్పడున్న మావోయిస్టులు తాజాగా ఆంధ్రప్రదేశ్ లోని చింతూరులో వాహనాలపై దాడులకు పాల్పడి కారుకు నిప్పుపెట్టడంతో ఏజెన్సీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయంతో అటవీప్రాంతాల గ్రామస్తులు వున్నారు. మావోయిస్టుల టార్గెట్ లో ఉన్న రాజకీయ నాయకులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని, గ్రామాలకు వెళ్లవద్దని పోలీసులు హెచ్చరించారు.

## గెలికి తిట్టించుకుంటున్నారు.

**హైదరాబాద్** శ్వేత పత్రాలు సభలో పెట్టి గెలిక్కున్నట్లు ఉంది. మమ్మల్ని గెలికి తిట్టించుకుంటున్నరని బీఆర్ఎస్ ఎమ్మెల్యేదానం నాగేందర్ అన్నారు. సభలో ప్రభుత్వం డిఫెన్స్ లో పడింది. పథకాలు ఆలస్యంగా అమలు చేయడానికే శ్వేతపత్రం అని మొదలు పెట్టారు. ప్రభుత్వం అప్పులు బయటపెడితే భవిషత్ ఇబ్బంది అవుతుంది. హరీష్ రావు, కేటీఆర్ కు మంత్రుల కౌంటర్ సరిపోవడం లేదని అన్నారు. ఇరిగేషన్ పై మా హరీష్ ఉతికి ఆరేస్తరు. మంత్రులు అసలు విషయాలు చెప్పకుండా పైపై వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ పరిపాలనలో జాగ్రత్తగా వెళుతున్నారు. సీఎం పదవి రేవంత్ చిరకాల వాంఛ. రేవంత్ .. అంత ఈజీ గా వదులుకోరు. లక్ష్యం పెట్టుకుని.. రేవంత్ సీఎం అయ్యారు. రెండేళ్ల క్రితమే కాంగ్రెస్ సీనియర్ లు రిటైర్డ్ అవుతరు. నేనే సీఎం అని చెప్పాడు. మా ఎమ్మెల్యేలు కొందరు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అనడం సరికాదు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని కేసీఆర్ కూడా చెప్పారని అన్నారు.

# విదేశాలకు వెళ్లాలన్న యువకుల కథే ..డంకీ

రెండు వరస హిట్స్ ఇచ్చిన షారుఖ్ ఖాన్ ఇప్పుడు మూడో సినిమా 'డంకీ'తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దీనికి రాజ్ కుమార్ హిరాణి దర్శకుడు, అతను ఇంతకు ముందు 'మున్నాభాయ్', 'లగే రహే మున్నాభాయ్', '3 ఇడియట్స్', 'పీకే', 'సంజు' లాంటి చాలా గొప్ప గొప్ప సినిమాలు చేశారు. ఇప్పుడు ఈ 'డంకీ' సినిమా కి దర్శకత్వం చేశారు. పంజాబ్ లోని ఒక ఊరులో నలుగురు స్నేహితులు ఇంగ్లాండ్ వెళ్లాలని కలలు కంటారు. మను (తాప్సి), సుఖీ సింగ్ (విక్కీ కౌశల్), బగ్గు (విక్రమ్ కొచ్చర్), బల్లి (అనిల్ గ్రోవర్) నలుగురూ ఇంగ్లాండ్ వెళ్లాలని అనుకుంటారు, కానీ వాళ్ళ దగ్గర వీసాలు లేవు, టికెట్స్ కొనడానికి డబ్బులు కూడా లేవు ఇంగ్లీష్ రాదు. ఆ సమయంలో హార్డీ సింగ్ (షారుఖ్ ఖాన్) అనే ఒక సైనికుడు తన ప్రాణాలు కాపాడిన వ్యక్తిని వెతుకుతూ ఆ గ్రామం వస్తాడు, ఆ వ్యక్తి మనుకి అన్న అని తెలుసుకొని, ఇక ఈ నలుగురినీ ఇంగ్లాండ్ పంపించే బాధ్యత తన మీద వేసుకుంటాడు. అదే ఊరులో ఇంగ్లీష్ నేర్పే వ్యక్తి బొమ్మన్ ఇరానీ దగ్గర అందరూ క్లాసుకు వెళతారు. కానీ వీళ్ళకి సరిగా ఇంగ్లీష్ రాకపోవటంతో ఇంగ్లాండ్ కి వెళ్ళడానికి వీసాలు రావు. అప్పుడు హార్డీ సింగ్ ఏమి చేసాడు, ఎలా వీళ్ళని ఇంగ్లాండ్ తీసుకెళ్లాడు, అక్కడ వీళ్ళకి ఎటువంటి సంఘటనలు ఎదురయ్యాయి, చివరికి అందరూ మళ్ళీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నారన్నదే 'డంకి' సినిమా కథ. దర్శకుడు రాజ్ కుమార్ హిరాణి తనదైన శైలిలో వినోదాత్మకం తో కూడిన భావోద్వేగాలు బాగా చూపిస్తారు. బాలీవుడ్ లో దర్శకుడిగా అతను చేసినవి ఈ 'డంకి'తో కేవలం ఆరు సినిమాలే అయినా వాటి తాలూకా ప్రభావం చాలా పెద్దగా ఉంటుంది. ఇప్పుడు ఈ 'డంకి' లో 95 దశకంలో పంజాబ్ కి చెందిన ఒక వూరు నుండి నలుగురు కుర్రాళ్ళు డబ్బు సంపాదించి, తమ జీవితాలు బాగుపడాలని అందుకోసం లండన్ వెళ్లాలని కలలు కంటారు. కానీ దానికి వీసా కావాలి, ఇంగ్లీష్ తెలియాలి, కొన్ని పరీక్షలు రాయాలి ఇలా చాలా దాటుకుంటూ వెళ్ళాలి. కానీ ఇంగ్లీష్ రాని, డబ్బులు లేని ఈ నలుగురు దొంగదారిని లండన్ వెళ్ళడానికి నిశ్చయం



చేసుకుంటారు. దానికి ఒక మాజీ సైనికుడు హార్డీ సింగ్ సహాయం చేస్తాడు. అయితే ఇక్కడ ఆ నలుగురూ వీసా కోసం పడే బాధలు, కష్టాలు అన్నీ వినోదాత్మకంగా చూపించారు దర్శకుడు రాజ్ కుమార్. ఇందులో ఎన్నో భావోద్వేగాలు కూడా ఉంటాయి. ఇక తీరా వెళ్ళాక అక్కడ ఏమైనా వాళ్ళ బతుకులు, జీవితం బాగుపడిందా అంటే అదీ లేదు, అదీ కాకుండా, సొంత దేశం, సొంత వూరు, సొంత గడ్డ వదులుకొని ఎంత దూరం పోయినా వాళ్ళ మనసులు ఎప్పుడూ ఇక్కడే ఉంటాయి. మాతృ దేశం, దేశభక్తి ఇవన్నీ అంతర్లీనంగా తనదైన శైలిలో చూపించిన రాజ్ కుమార్ ఈ 'డంకి' సినిమా ద్వారా ఇప్పుడు విదేశాలకి ఇబ్బడిముబ్బడిగా ఎగబడుతున్న యువతకి ఒక సందేశంలా ఈ సినిమా ఉపయోగపడుతుంది.

ఎంతో వినోదాత్మకంగా, భావోద్వేగాలతో సన్నివేశాలు ఉంటాయి. రెండో సగంలోనే కొంచెం సాగదీత ఉంటుంది, కానీ అక్కడక్కడా మళ్ళీ భావోద్వేగ సన్నివేశాలతో, దేశభక్తిని మిళితం చేస్తూ చూపించారు. 'డంకి' సినిమా దేశభక్తిని చాటిచెపుతోంది, అలాగే మాతృదేశంలో తనవారందిరితో జీవిచటంలో వున్న సంతోషం, విదేశాలకు కేవలం డబ్బుకోసం వెళ్లడంలో వున్న ఆనందంతో పోలిస్తే అక్కడ ఏమీ ఉండదు అని పరోక్షంగా ఈ సినిమాతో చెప్పారు దర్శకుడు రాజ్ కుమార్.




# సంక్రాంతికి కుమ్మేద్దాం

## - ఈగిల్‌గా వస్తోన్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా టీజర్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్- ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లాంచ్ చేశారు. యాక్షన్, డ్రామా, లవ్, ఎమోషన్‌తో ట్రైలర్ ప్యాక్డ్‌గా వుంది. ఇంతకుముందు విజయవంతమైన కార్తికేయ 2 చిత్రానికి రాసిన మణిబాబు కరణం పవర్‌ఫుల్ డైలాగ్‌లు రాశారు. కార్తీక్ ఘట్టమనేని లార్జర్ దెన్ లైఫ్ కథతో రవితేజను చాలా అద్భుతంగా చూపించారు. టేకింగ్ టాప్ క్లాస్. కార్తీక్ ఈ సినిమా ఎడిటర్, మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్ ప్లే రాశారు. రవితేజ రెండు విభిన్నమైన గెటప్‌లలో వైవిధ్యం చూపించారు. అతను క్లీన్ షేవ్ లుక్‌లో లవర్‌బాయ్‌గా కనిపిస్తుండగా, గడ్డం, పొడవాటి జుట్టుతో వైల్డ్, రగ్గడ్‌గా కనిపించారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ 'ఈ సినిమాతో కార్తిక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడు. సినిమా చాలా బావుంటుంది. తనకి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. హీరోయిన్స్ కావ్య, అనుపమ చక్కగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నా హోమ్ ప్రొడక్షన్ లాంటింది. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్‌తో మరొక చిత్రం ప్రారంభించబోతున్నాము. దీనితో కలసి హ్యాట్రిక్ హిట్ అయిపోవాలని కోరుకుంటున్నాను.. 'ఈగల్' సినిమాతో జనవరి 13న కుమ్మేద్దాంఅని అన్నారు. ఈ సంక్రాంతికి 'ఈగల్'తో నెక్స్ బ్లాక్‌బస్టర్‌కి సిద్ధమవుతున్నామని తెలిపారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ ఈగల్ సినిమా పండక్కి గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.

# యాత్ర-2కు శ్రీకారం

## జగన్ పాదయాత్ర లక్ష్యంగా చిత్రీకరణ

తెలుగు సినిమా పరిశ్రమలో గత కొంత కాలంగా వరుస బయోపిక్స్ వస్తున్నాయి. పలువురు సినీ తారలతో పాటు క్రీడా, రాజకీయ ప్రముఖుల జీవిత కథల ఆధారంగా చిత్రాలు తెరకెక్కుతున్నాయి. వీటిలో చాలా బయోపిక్స్ మంచి విజయాలను అందుకున్నాయి.

అలాంటి వాటిలో 'యాత్ర'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కింది. మహి వి రాఘవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2019 ఎలక్షన్స్ ముందు విడుదల అయ్యింది. ఈ మూవీ మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు వైఎస్ జగన్ కు బాగా కలిసి వచ్చింది. యాత్ర' మంచి సక్సెస్ అందుకోవడంతో వైఎస్సార్ తనయుడు, ఆంధ్రప్రదేశ్ తాజా ముఖ్యమంత్రి జీవిత కథ ఆధారంగా సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ మహి వీ రాఘవ్. 'యాత్ర 2' పేరుతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో జీవా జగన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'యాత్ర 2' టైటిల్, మోషన్ పోస్టర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. వైఎస్ అభిమానులతో పాటు సినీ అభిమానుల నుంచి మంచి ఆదరణ లభించింది. గురువారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బర్త్ డే కావడంతో 'యాత్ర 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్ డేట్ ఇచ్చారు. ఈ మూవీకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో వైఎస్సార్‌గా మమ్ముట్టి కనిపించగా.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగా జీవా దర్శనమిచ్చాడు. ఈ పోస్టర్‌ను చూసి వైఎస్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక 'యాత్ర 2' సినిమా వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత నుంచి మొదలవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రను మెయిన్ గా చూపించబోతున్నట్లు సమాచారం. పాదయాత్రతో మొదలై, ముఖ్యమంత్రి అయ్యే వరకు ఈ సినిమా కథ కొనసాగనుందట. అంతేకాదు, జగన్ పాలనలో ప్రజలు ఎలా ఉన్నారు అనేది కూడా టచ్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

అదే సమయంలో జగన్ మీద ప్రతిపక్షాల కుట్రలను కూడా ఈ చిత్రంలో హైలెట్ చేయబోతున్నారట. యాత్ర 2' చిత్రాన్ని త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. 'యాత్ర' సినిమా ఫిబ్రవరి 8, 2019లో విడుదలకాగా, 'యాత్ర 2' ని కూడా అదే రోజు అంటే ఫిబ్రవరి 8, 2024న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.




# దళపతి 68 చిత్ర టైటిల్ ఖరారు కాలేదు

## - చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పష్టీకరణ



విజయ్ హీరోగా వెంకట ప్రభు దర్శకత్వంలో 'దళపతి 68' చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే! మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభుదేవా, లైలా, స్నేహ ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రం టైటిల్ విషయంలో కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పందించారు. దళపతి 68'కు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిల్లో నిజం లేదు. మీరంతా మా సినిమాపై చూపిస్తోన్న అభిమానానికి థ్యాంక్స్. వెంకట ప్రభు ఓ కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారు. 'బాస్', 'పజిల్' అనే టైటిల్స్ ఈ సినిమాకు సంబంధించినవి కావు. మా సినిమా టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తాం. అప్పటి వరకూ వెయిట్ చేయండి' అని ట్వీట్ చేశారు ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ అధినేత అర్చన కల్పతి. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రంలో విజయ్ డ్యూయల్ రోల్ చేయనున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం తెరకెక్కునున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాల్లో షూటింగ్ జరుగుతోంది. ఇక ఇందులో విజయ్ వింటేజ్ లుక్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఆ కాలంలో తను ఎలా ఉండేవాడో అచ్చంగా అలాగే కనిపించడానికి 'డీ ఏజ్‌నింగ్ టెక్నాలజీ' వాడుతున్నారని కోలీవుడ్ మీడియా చెబుతోంది.

# నేడు ప్రభాస్ సలార్ విడుదల

## - డంకీ, సలార్‌ల మధ్య థియేటర్ల గొడవ




చాలాకాలంగా ఎదురు చూస్తున్న సలార్ నేడు విడుదల కాబోతోంది. అయితే ఉత్తరాదిలో డంకీ కారణంగా సలార్‌కు తక్కువ థియేటర్లు దక్కాయి. దీనిపై నిర్మాతలు మండిపడుతున్నారు. నేషనల్ మల్టీప్లెక్స్ చైన్స్ పీవీఆర్, ఐనాక్స్‌కు ప్రభాస్ నటించిన 'సలార్' టీమ్ నుంచి భారీ షాక్ తగిలింది. ఉత్తరాదిలో షారుక్‌ఖాన్ నటించిన 'డంకీ' చిత్రానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో దక్షిణాది విషయంలో ఝలక్ ఇచ్చారు. నార్త్‌లో 'సలార్'కు అన్యాయం చేయాలని చూస్తే సౌత్ ఇండియాలో సినిమాను ఇచ్చేది లేదని ప్రభాస్ దర్శక నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు కొట్టినట్లు చెప్పడంతో పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి గట్టి షాక్ తగిలింది, అసలు విషయంలోకి వెళ్తే..ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వహించిన 'సలార్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. షారుక్‌ఖాన్ నటించిన డంకీ దాని కంటే ఒక్క రోజు ముందు గురువారం విడుదలైంది. నార్త్ ఇండియాలో ఆ సినిమాకు పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్ సంస్థలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అధిక సంఖ్యలో థియేటర్లు ఏర్పాటు చేశాయి. ప్రభాస్ కంటే షారుక్‌ఖాన్ కు ఎక్కువ స్క్రీన్స్ ఇవ్వడానికి ప్లాన్ చేశారు. దాంతో ప్రభాస్ నిర్మాతలు వాళ్లకు షాక్ ఇచ్చేలా ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణల్లో 'సలార్' బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. అయితే... బుక్ మై షో, పేటీఎం వంటి టికెట్ బుకింగ్ యాప్స్ ఓపెన్ చేసి చూస్తే! పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లో బుకింగ్ ఓపెన్ కాలేదు. ఎందుకంటే... ఉత్తరాది రాష్ట్రాల్లో తమ సినిమాకు తక్కువ ఇస్తామని చెప్పినందుకు, దక్షిణాది రాష్ట్రాల్లో కూడా వాళ్ళకు సినిమా ఇవ్వడం మానేశారు. పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి వాళ్ళ స్క్రీన్స్ లో సినిమా విడుదల చేయమని చెప్పేశారు. ఉత్తరాదిలో ప్రభాస్ కంటే షారుఖ్ ఖాన్, దర్శకుడు రాజ్ కుమార్ హిరాణీకి అభిమానులు ఎక్కువ. నార్త్ ఇండియాలో వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి అక్కడ ప్రయారిటీ ఇవ్వాలని భావించిన పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యం సౌత్ ఇండియాలో పెద్ద మార్కెట్ మిస్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సలార్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఉన్నారు. కేరళలో 'బాహుబలి 2' రికార్డులను ఈ సినిమా బ్రేక్ చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. 'కెజియఫ్'తో ఇండియాలో స్టార్ దర్శకుడిగా ప్రశాంత్ నీల్ గుర్తింపు తెచ్చుకున్నారు. కన్నడలో ఆయన నంబర్ వన్ దర్శకుడు. తెలుగులో ప్రభాస్ మార్కెట్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.. దక్షిణాదిలో 'సలార్'కు పోటీ లేదు. ఆ సినిమా ఏ థియేటర్లలో ఉంటే ఆ థియేటర్లకు ప్రేక్షకులు వెళ్తారు. దీంతో పీవీఆర్, ఐనాక్స్, మిరాజ్ మల్టీప్లెక్స్ చైన్‌కు లాసు తప్పదు. ఇదంతా తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు డంకీ చిత్రం గురించి ట్రోలింగ్ మొదలుపెట్టారు. అక్కడ షార్క్ అయితే... ఇక్కడ ప్రభాస్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

ప్రజాప్రశ్న EFFECT

## యాదగిరి గుట్ట ఆలయ ఈవో

# గీతారెడ్డి రాజీనామా

- ప్రజా ప్రశ్న కథనానికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి
- యాదగిరిగుట్ట అవినీతి అక్రమాల పై విచారణకు సీఎం ఆదేశం
- సొంత నిర్ణయాలతో భక్తులను ఆలయ సిబ్బందిని రిపోర్టర్లను ఇబ్బందులకు గురిచేసిన ఈవో
- ఇష్టారాజ్యంగా ధరలు పెంచి భక్తులకు దైవదర్శనాన్ని కూడా ఖరీదుగా మార్చిన ఈవో గీతారెడ్డి


ప్రజాప్రశ్న

యాదగిరిగుట్టపై నిలువు దోపిడి

భక్తుల సౌకర్యాలు అంతంత మాత్రమే..



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో గీతారెడ్డి గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ప్రజా ప్రశ్న దినపత్రికలో గురువారం నాడు యాదగిరిగుట్ట పై నిలువు దోపిడీ అనే కథనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఈవో రాజీనామా చేయాలని ఎండోమెంట్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దానితో ఎండోమెంట్ కమిషనర్ యాదగిరిగుట్ట ఈవో గీతారెడ్డిని రాజీనామా చేయాలని సూచించినట్లు తెలిపారు. 2014లో ఆమె యాదాద్రి ఆలయ ఈవోగా నియామకమయ్యారు. 2020లో పదవి విరమణ అనంతరం తిరిగి ప్రభుత్వం ఆమెనే ఈవోగా కొనసాగించింది కెసిఆర్ ప్రభుత్వం. అయితే ఆలయ ఈవో గీత పైన స్థానిక ప్రజల నుంచి ప్రజాప్రతినిధుల నుంచి పలువురు అధికారుల నుంచి అనేక ఆరోపణలు వచ్చాయి. అయితే అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఈ ఆరోపణలను ఎప్పుడూ పట్టించుకోలేదనే భావన స్థానిక ప్రజలలో నెలకొంది. అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత సైతం ఈవో పనితీరుపై పలుసార్లు మాజీ సీఎం కేసీఆర్ కు సైతం వివరించినట్లు ఆయన లెక్క చేయలేదు. భక్తుల ఇబ్బందులను, ఆలయ అధికారుల అవినీతి అక్రమాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. స్థానిక భక్తులకు రోజువారి దర్శనం లేకుండా కేవలం శనివారం మాత్రమే స్థానిక భక్తులు దర్శనానికి రావాలని, మిగతా రోజులలో మామూలు భక్తుల వల్లే రావాలని నిబంధనలు సైతం స్థానిక ప్రజలను ఆగ్రహానికి గురిచేశాయి. ఇష్ట రాజ్యాంగ ధరలు పెంచి భక్తుల నడ్డి విరిచారు ఈవో గీతారెడ్డి. ఆమె పదవీకాలం ముగిసిన తిరిగి పదవి అప్పగించడంతో ఇష్టారాజ్యంతో సొంత నిర్ణయాలతో పలు నిబంధనలు విధించి ప్రజలను, కింది స్థాయి సిబ్బందిని, భక్తులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక దశలో స్థానిక జర్నలిస్టులకు సైతం అనేక ఆంక్షలు విధించి ఆరోపణలు ఎదుర్కొంది. ఇప్పటికైనా ఒక ఐఏఎస్ స్థాయి అధికారిని యాదాద్రి ఆలయ ఈవోగా నియమించాలని భక్తులపై అధిక రేట్ల భారం పెట్టి దైవ దర్శనం అంటేనే అమ్మో అనే విధంగా చేసిన కేసీఆర్ ప్రభుత్వ తప్పులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిచేయాలని యావత్ తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న

# కరోనా కేసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో 925 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 6 కొవిడ్ పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 19కి చేరింది. గత 24 గంటల వ్యవధిలో కరోనా బారి నుంచి ఒకరు కోలుకున్నట్లు వైద్యారోగ్యశాఖ తన బులిటెన్‌లో పేర్కొంది. కొత్త కేసుల్లో నాలుగు హైదరాబాద్‌లో నమోదు కాగా, రంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఒక్కో కేసు నమోదైంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 19 మంది ఐసోలేషన్ లో ఉండగా.. 54 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్యశాఖ గురువారం వెల్లడించింది. కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. కరోనా లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే ఆస్పత్రిలో చేరి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నారు.కాగా, కేరళ సహా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కరోనా వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం అప్రమత్తమైంది. ప్రస్తుతం జేఎన్1 వేరియంట్ రకం ఎక్కువగా విస్తరిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడికక్కడ కేసుల కట్టడికి చర్యలు తీసుకోవటంతో పాటు మహమ్మారి విజృంభిస్తే సమస్య లేకుండా చూసేందుకు ప్రభుత్వం ఆస్పత్రులను కూడా సన్నద్ధం చేస్తోంది. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. మరోవైపు, దేశంలో కొత్తగా 594 కరోనా కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 2,699 కరోనా పాజిటివ్ కేసుల్ని గుర్తించారు. కొత్త వేరియంట్ స్ప్రెడ్ అవుతోన్న క్రమంలో తెలంగాణ వైద్య శాఖ అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు అధికారులు. చెస్ట్ హాస్పిటల్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. కొత్త వేరియంట్‌ను గుర్తించేలా టెస్టులు పెంచుతున్నామన్నారు సూపరింటెండెంట్ ఖాన్. భయపడాల్సిన అవసరం లేదని కరోనా రాకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందన్నారు.

## వ్యతిరేకత ప్రభుత్వం మీదనా.?

# ఎమ్మెల్యేల మీదనా.?

## - మార్పు వెనుక సీఎం జగన్ వ్యూహం ఏంటి.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అధికార పార్టీ అధినేత జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి కారణం ఎమ్మెల్యేలే అన్నట్లుగా వైసీపీ అధినేత వ్యవహరిస్తున్నారు. వారిని మార్చేస్తే తన గెలుపు సులువు అనుకుంటున్నారు. కానీ జగన్ రాజకీయ వ్యూహాలు గత నాలుగున్నరేళ్లుగా ఏపీలో ఉన్న పరిస్థితుల్ని చూస్తే అసలు ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిత్తమాత్రులుగానే ఉన్నారని అసలు వ్యతిరేకత ఉంటే గింటే ప్రభుత్వంపైనే ఉంటుందంటున్నారు. ఈ విషయం తెలిసి కూడా జగన్ ఎమ్మెల్యేలతో ఆటాడుకుంటున్నారా.? లేకపోతే అంతా ఎమ్మెల్యేల వల్లే తప్పు జరిగిందని చెప్పాలనుకుంటున్నారా.? అనేది అనేక మందిని ఆశ్చర్య పరుస్తోంది.




### దిద్దుబాటు కోసం జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నాలు

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చాలావేగంగా బలహీనపడుతున్నారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. దీనికి తగ్గట్లుగానే దిద్దుబాటు కోసమని ఆయన తీసుకుంటున్న చర్యలు పరిస్థితిని సరిదిద్దకపోగా ఆ పార్టీని మరింత గందరగోళంలోకి నెడుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. తన పార్టీ ఇంత వేగంగా ప్రజల మద్దతు కోల్పోవడానికి అసలు కారణాలు ఏమిటో గుర్తించకుండా ఎమ్మెల్యేలను బలిచేసేందుకు సిద్ధమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలను తప్పిస్తే తాను ఘనవిజయం సాధిస్తానని భావిస్తున్నారు. కొన్ని చోట్ల అప్పుడే ప్రత్యామ్నాయ అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా చాలాచోట్ల ఇలా చేయబోతున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. దీని వల్ల వైసీపీలో గందరగోళం ఏర్పడింది.

### దూరమవుతున్న ద్వితీయ శ్రేణి నాయకత్వం

నాయకుడికి, ప్రజలకు మధ్య చాలా రాజకీయ యంత్రాంగం ఉంటుంది. గ్రామస్థాయి నాయకులు, సర్పంచులు, మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు- ఇలా రాష్ట్రమంతా విస్తరించి ఉన్న ద్వితీయశ్రేణి నాయకత్వ వ్యవస్థను జగన్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వారికి ప్రభుత్వంలో ఎటువంటి పనీ, పాత్రా లేకుండా చేశారు. వారంతా జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ద్వితీయశ్రేణి నాయకత్వం దూరమైతే గ్రామాల్లో, కిందిస్థాయిలో చేసే నష్టం మామూలుగా ఉండదు. ఈసారి జగన్‌ను ఓడించబోయేది చంద్రబాబు-పవన్ కల్యాణ్ కాదు, ఈ ద్వితీయశ్రేణి రాజకీయ నాయకత్వమేనని కొంత మంది రాజకీయ విశ్లేషకులు చెబుతూ వస్తున్నరు. వీరు చంద్రబాబు-పవన్ కల్యాణ్‌లతో చేరిపోయి నష్టం కలిగించవచ్చు లేక పార్టీలో ఉండే జగన్ ప్రయత్నాలకు గండికొట్టవచ్చు. ఇది ద్వితీయ శ్రేణి నాయకత్వం పరిస్థితి అంటున్నారు. ఈ సమస్యను జగన్ గుర్తించడం లేదన్న వాదన గట్టిగా వినిపిస్తోంది.

### అసంతృప్తి అంతా ఎమ్మెల్యేల మీదనే ఉందని చెప్పాలనుకుంటున్నారా.?

జగన్ గెలవాలని గత ఎన్నికల్లో ఎంతెంతో ఆధారపడిన వర్గాలలో ఇప్పుడు ఎంత మంది ఆయనతో ఉన్నారు? ప్రభుత్వోద్యోగులు లేరు. జగన్ మీటలు నొక్కుడు చూసి మధ్యతరగతి, మేధావి వర్గాలు విస్మయానికి లోనవుతున్నాయి. ఈ రాష్ట్రాన్ని ఏ తీరానికి తీసుకెళతారోననే ఆందోళనతో మండిపడుతున్నాయి. సామాజిక వర్గాలు కూడా ముందటిమాదిరిగా ఏకపక్షంగా లేవు. జగన్‌ను నెత్తికెత్తుకున్న రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు జగన్‌తో సంతృప్తిగా లేదు. రెడ్డి సామాజికవర్గానికి ప్రభుత్వంలో, పదవుల్లో పెద్ద పీట వేసినా రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది జగన్ పనితీరు చూసి దూరమయ్యారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారడం, కొందరు రాజీనామా చేయడం ఇందుకు సూచనలని చెప్పుకోవచ్చు. కాపు సామాజిక వర్గంలో విభజన వచ్చింది. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న విమర్శలు కాపు సామాజికవర్గంలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక బీసీ మంత్రం కూడా పనిచేయడం లేదు. అయితే ఇలాంటి సమస్యలన్నింటికీ ఎమ్మెల్యేలే కారణమని వారిని మార్చడం ద్వారా అంతా సెట్ అవుతుందని జగన్ అనుకోవడం మాత్రం రాజకీయ వర్గాలను సైతం ఆశ్చర్య పరుస్తోంది.

### వ్యతిరేకతకు కారణాలను గుర్తించడానికి సిద్ధంగా లేరా ?

పాలనతో జగన్ మోహన్ రెడ్‌డది ప్రత్యేక శైలి పనిచేసే సచివాలయం లేదు. మంత్రి మండలి లేదు. ఆయన ఎవరినీ కలవరు. ఎవరికీ అపాయింటుమెంట్లు ఉండవు. ముఖ్యమంత్రికి, ప్రజలకు మధ్య సజీవ వారధిగా ఉండాల్సిన నాయకత్వం పూర్తిగా సంబంధాలు కోల్పోయి ఉంటుంది.

ఇలాంటి తప్పుల్ని సరిదిద్దుకోకుండా అభ్యర్థులనే జగన్ టార్గెట్ చేయడం వారిని మార్చేసి తాను గెలుస్తానని అనుకుంటూ ఉండటం ఆశ్చర్యకరంగా మారింది. ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిత్త మాత్రులు అయితే మరి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎలా పెరుగుతుంది.? ఏ టు జడ్ పాలన చేసే వారి వల్లే పెరుగుతుంది. ఈ విషయాన్ని సీఎం జగన్ గుర్తించడం లేదన్న వాదన వైసీపీలోనే వినపిస్తోంది.

## తెలంగాణలో

# చలి పంజా

## - వణికిపోతున్న ప్రజలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం 8 గంటల వరకు మంచు ఉంటుంది. దీంతో రోడ్లపై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి గాలులు వీస్తున్నాయి. దీంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. బుధవారం పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గడిచిన 24 గంటల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో కనిష్ఠంగా 9.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. కుమురం భీం జిల్లా సిర్పూర్ (యూ)లో 10.4, నిర్మల్ జిల్లా పెంబిలో 11 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా భీమినిలో 14.8గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా పేర్కొంది. రానున్న రెండు రోజులు ఉమ్మడి ఆదిలాబాద్‌లో 11 నుంచి 15 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు గ్రేటర్ పరిధిలోనూ చలి తీవ్రత పెరిగింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠంగా 28.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా కనిష్ఠంగా 15.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. హైదరాబాద్ లో రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నట్టు అధికారులు తెలిపారు. దక్షిణ తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మ్మడి ఖమ్మం జిల్లాను చలి వణికిస్తోంది. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటలు దాటే వరకు చలి పంజా విసురుతోంది. రాత్రి 8 గంటల తర్వాత పట్టణాల్లోని షాపింగ్ మాల్స్, ఇతర దుకాణాలలో ఒక్కసారిగా రద్దీ తగ్గుతోంది.

# యధావిధిగా సింగరేణి ఎన్నికలు

## - ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన హైకోర్టు



హైదరాబాద్,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు తీర్పుతో ఈనెల 27న సింగరేణి ఎన్నికలు యధావిధిగా జరుగనున్నాయి. సింగరేణి ఎన్నికలపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలని హైకోర్టును ప్రభుత్వం కోరింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన కారణంగా ఎన్నికలను డిసెంబర్ 27కు బదులు వచ్చే ఏడాది మార్చ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. ఇప్పటికే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పలుమార్లు వాయిదా కోరిన వైనాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఇక మళ్లీ వాయిదా వేయలేమని ధర్మాసనం తేల్చిచెప్పేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో అండర్ టేకింగ్ ఇచ్చారు కదా హైకోర్టు ప్రశ్నించింది. సింగరేణి ఎన్నికలు డిసెంబర్ 27 నే నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588